




## భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా రైతులకు పరిష్కారం

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 29, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో.. భారీ అగ్ని ప్రమాదం

## యూనిట్I బాయిలర్ వద్ద ఆయిల్ లీకు





మిర్యాలగూడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులోని యూనిట్ Iలో సోమవారం తెల్లవారుజామున మూడు గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. బాయిలర్ పైపు నుండి ఆయిల్ లీకేజీ అయ్యి మంటలు చెలరేగటంతో యూనిట్ I పాక్షికంగా దెబ్బతిన్నది.

వచ్చే నెలలో యూనిట్ ను ప్రారంభించనుండగా అందుకుగాను అధికారులు ముందస్తు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ప్రక్రియలో సోమవారం తెల్లవారుజామున ఆయిల్ లీక్ కావటంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ప్రమాదాన్ని గుర్తించిన అధికారులు, సిబ్బంది వెంటనే అగ్నిమాపక వాహనాలు పిలిపించి ఇతర విభాగాల్లో ఉన్న సిబ్బంది సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెద్దగా ఆస్తి, ప్రాణ నష్టం

2 లో..



# పదేళ్లుగా నల్లగొండ.. అభివృద్ధికి దూరం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత పదేళ్లలో ఒక్క ఇరిగేషన్ పనులు చేపట్టలె...

డిండిలిఫ్ట్ కు 1800 కోట్లతో పనులుమొదలు పెట్టి కాల్వలను విస్తరిస్తాం

ఎస్ ఎల్ బి సి మా హయాంలోనే పూర్తి చేస్తాం...

ఇక నుండి రెండు నెలలకోసారి ప్రాజెక్టులపై సమీక్ష చేస్తా..

మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి



2 లో..

నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్28,ప్రభాతవార్త: ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా లో చేపట్టిన పలు అభివృద్ధి



# సాదాబైనామాల.. సమస్యకు తెర

అవగాహన కల్పిస్తున్న అధికారులు

భూభారతితో సమస్యకు మోక్షం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,60,263 దరఖాస్తులు

సమస్య పరిష్కారమైతేనే పథకాల వర్తింపు

సాదా బై నామాల సమస్య కూడా పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో భూభారతి చట్టం ద్వారా సాదా బై నామాలకు మోక్షం కలగనుంది. ఏళ్ల తరబడి సాదా బై నామాల

2వ పేజీలో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతుల్లో ఆశలను రేకెత్తిస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూభారత్ చట్టం అమలుకు రాష్ట్ర ప్రభుత్వము శ్రీకారం చుట్టింది. పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ముందుగా మూడు మండలాలను ఎంపిక చేసుకున్నారు. భూభారతపై అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో ఈ చట్టము అమలు కానుంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వము, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ధరణి పోర్టల్ ఉన్నప్పటికీ రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయి. నేటికీ భూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారు.

# ఉపాధికి గండి

## కుదింపునకు గురవుతున్న పనిదినాలు

## కుదేలు కానున్న వ్యవసాయ కూలీలు



భువనగిరి, ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారే పరిస్థితులు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. శ్రమజీవులు సుదీర్ఘ పోరాటాల

2 లో..

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

జరగకుండా మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదం పై పూర్తిగా ధ్రువీకరించని జెన్కో అధికారులు. ట్రయల్ రన్ చేసే సమయంలో ఇలాంటి ప్రమాదాలు సహజమే అని అధికార వర్గాలు వెల్లడిస్తున్నా యని సమాచారం. ప్రమాద తీవ్రతను తగ్గించి మంటలు అదుపులోకి రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన ప్రమాదం ద్వారా లోపాలను గుర్తించి, వాటిని వీలైనంత తొందరలో సరిచేసి తిరిగి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు అధికార వర్గాల సమా చారం. ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్... యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రమాదంపై తక్షణమే స్పందించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) సోమవారం ప్లాంటును సందర్శించి ఘటన జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటన వివరాలను వెల్లడించిన అధికారులు మిగిలిన మూడు బాయిలర్లు రన్ చేయడంలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ప్రమాదానికి గురైన బాయిలర్ గ్యాస్ కట్ కు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. జరిగింది స్వల్ప ప్రమాదమేనని అధికారులు ఆందోళన చెందకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలనడంతో 24 గంటల్లోపు బాయిలర్ రిపేర్ చేసి మనుగడ లోకి తీసుకొస్తామని అధికారులు వెల్లడించారు.

# పదేళ్లుగా నల్లగొండ అభివృద్ధికి దూరం

(మొదటి పేజీ తరువాయి..)

పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 36 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అద్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్ళు అదికారంలో ఉన్నా నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు చేపట్టలేదని కనీసం జిల్లాలో ఉన్న సమస్యల పరిష్కరించే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు . ఎన్నో ఏళ్ల నుండి ఈప్రాంత రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు మొదలుపెట్టామని చెప్పారు . హై లెవెల్ కెనాల్ కు 442 కోట్లు మంజూరు చేశామని ,పిల్లాయ పల్లి కాలువ ,శివన్న గూడెం నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట త్వరితగతిన మంజూరు చేస్తానని ప్రకటించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రైతుల ప్రయోజనం కోసం మూసి పునరుద్ధరణ చేసి రైతులకు మేలు చేస్తామన్నారు. తమ హయాంలోనే ఎస్ఎల్బిసిని పూర్తిచేసి నీరందిస్తామని చెప్పారు . దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు ,మరో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తిచేస్తామని, అలాగే ఐటిపాముల లిఫ్ట్ పనులు కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మేలు చేసే నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి అతి త్వరలోనే స్టేజి వన్ ద్వారా సాగు నీరు ఇస్తామన్నారు . రాచకాలువ పనులు పూర్తి చేస్తామని, గంధమల్ల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపూర్ ,చౌటుప్పల్‌కు కాల్వ విస్తరించి నిరందిస్తామన్నారు. పెల్లిపాకల, గాజుపేట లిఫ్ట్ ఇరిగేషన్ నుచేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల నుండి తుంగతుర్తికి సాగునీరు తెస్తామని, ఎస్సారెస్పీ ప్రాజెక్టును పునరుద్ధరణ చేసి నీళ్ల పెంచుతామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రజాప్రతినిధులు అదికారులతో రెండు నెలలకోకసారి సమీక్షిస్తామన్నారు. కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన తరువాత 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించామని, యాసంగి ధాన్యం కలుపుకుని మొత్తం 2,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించామని తెలిపారు . భారతదేశంలోని ఏ రాష్ట్రంలో పండించని విధంగా ధాన్యం పండించామని అది సాగునీటి ప్రాజెక్టుల తో సాధ్యమైందని చెప్పారు . రాష్ట్రంలో పండిన బియ్యాన్ని ఫిలిప్పీన్స్ కు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని తెలిపారు .సన్న ధాన్యం పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు లు ఏవి పూర్తి చేయలేదని, కొత్తగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ,ఉన్న రేషన్ కార్డుల పై దొడ్డు బియ్యం ఇచ్చారని తెలిపారు . హామీ ఇచ్చినట్లు ఉచితంగా 85 లక్షల జనాభాకు ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నామని, పేదలకు సన్న బియ్యం పథకం ఎంతగానే ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు లు ఇస్తామని చెప్పారు .మంత్రి ఉత్తమ్ సహకారంతో జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిరాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో జిల్లాలోని ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పారు. 36 కోట్ల రూపాయలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదనపు బ్లాకుకు శంకుస్థాపన ,సుమారు 50 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేయడం సంతోషమని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కలెక్టర్ కార్యాలయం అయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెరగడం, కార్యాలయాలు పెంపు వల్ల ప్రస్తుతం ఉన్న కలెక్టర్ సరిపోదని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 9 నెలల్లో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు .ఈ భవన నిర్మాణం పూర్తయితే డీఈఓ ,డిఎంహెచ్ కార్యాలయాలు సైతం జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోకి వస్తాయని తెలిపారు. హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు అన్నీ అములు చేస్తున్నట్లు చెప్పారు .

ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధిలో భాగంగా 1600 కోట్ల రూపాయలు మంజూరు చేసామని, అవసరమైతే మళ్లీ మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రులు 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మిండ్ల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు.

కార్యక్రమంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి , బీర్ల ఐలయ్య , ఎంఎల్ఏ లు కోమటరెడ్డి రాజగోపాల రెడ్డి , బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయ వీర్ రెడ్డి, మందుల సామేలు,వేముల వీరేశం ,బాలు నాయక్ , ఎంఎల్ సి లు శంకర్ నాయక్ , నెల్లికంటి సత్యం , కుంభం శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శరత్చంద్ర పవార్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాదా బై నామాల సమస్యకు తెర

(మొదటి పేజీ తరువాయి..)

సమస్య నలుగుతుంది. రైతులు సమస్య ఎలా పరిష్కరించుకోవాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన భూభారతితో తమ సమస్యకు తరపడే రోజులు దగ్గరపడ్డాయని సంతోషిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాదా బైనామాలకు సంబంధించి 1,60,263 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు కొన్ని దరఖాస్తులను విచారణ చేయగా మరికొన్ని దరఖాస్తులు తాసిల్దార్ కార్యాలయాల్లో ఫైల్ చేసి పెట్టారు. ధరణి పోర్టర్ లో సాదా బైనామాల పరిష్కారానికి ఆప్షన్స్ లేకపోవడంతో ఐదు సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాలు రైతులు తిరుగుతున్నారు. ధరణి పోర్టర్ లో ఇప్పటికీ పరిష్కారం కానీ భూ సమస్యలు ఎన్నో ఉండడంతో రైతులు కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ సవరించుకునే నిమిత్తం తిరుగుతూనే ఉన్నారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో భూభారతితో తమ సమస్యలు తీరుతాయని రైతులు ఆశిస్తున్నారు. 2020 అక్టోబర్ 24న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. కానీ సాదా బైనామాల ఫిర్యాదులు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదు. భూమి కొనుగోళ్ల పద్ధతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ద్వారా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాతే రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ లేనప్పుడు రైతులు భూముల క్రయవిక్రయాలకు సంబంధించి సాదా బైనామాలు తెల్ల కాగితాలపై ఒప్పందాలు చేసుకొని భూమిని తమ స్వాధీనంలోకి తెచ్చుకొని సాగు చేసుకున్నారు. అప్పుడు ఏ సమస్యలు ఉండేవి కావు. రాను రాను రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరిచేందుకుగాను నూతన సంవత్సరములు చట్టాలను పాలకులు ప్రవేశపెట్టారు. రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టారు. సదర్ పోర్టల్ సమస్యలకు నిలయంగా మారడంతో భూభారతిని ప్రవేశపెట్టారు. సాదా బైనామాలపై భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు రెవెన్యూ రికార్డులలో భూ హక్కులు లేకుండా పోయాయి. ఈ క్రమంలో రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు అందకుండా పోతున్నాయి. కిసాన్ సమన్ నిధి, రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా తదితర పథకాలకు రైతులు దూరమవుతున్నారు. ఈ క్రమంలోనే సాదా బైనామాలపై రాసుకున్న భూముల వివరాలకు చట్టబద్ధత కల్పించేందుకు గాను రెవెన్యూ రికార్డులలో నమోదు చేసేందుకు గాను భూభారతి తోడ్పడుతుంది. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లాలో సాదా బైనామాలకు సంబంధించి 45,219 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో 82,134 దరఖాస్తులు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 32,910 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులన్నీ పెండింగ్లో ఉన్నందున భూభారతితో పరిష్కారం అవుతాయని రైతులు భావిస్తున్నారు. 2014 జూన్ రెండు లోపు సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోలేని వారి భూములను రెవెన్యూ భూతస్త్రాల ప్రక్షాళన చేసి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసేందుకు ప్రభుత్వం 2020 అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నవంబరు 10 వరకు పొడిగించింది. మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. సదరు దరఖాస్తులన్నీ పరిష్కారానికి నోచుకోక రైతులు నిరీక్షి స్తున్నారు. గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన చేయాల ని డిజిటలైజ్ చేయగా ధరణి చట్టంతో కొత్త పాస్ పుస్తకాలను జారీ చేసింది. ఈ క్రమంలో పలు లోపాలు చోటు చేసుకోవడంతో భూభారతి చట్టంతో పరిష్కారం కానున్నాయి. పూర్తిస్థాయిలో భూభారతి అమలులోకి వస్తే సాదా బైనామాల సమస్యకు తెరపడనుంది. రైతుల ఇబ్బందులు తీరుతాయి. అంతేకాకుండా ధరణి చట్టంలో భాగంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుంది. ధరణి కారణంగా పట్టా భూమి ప్రభుత్వ భూమిగా పేర్కొనడం, ఒక సర్వే నెంబర్ లోని భూమి మరొక సర్వే నంబర్ లో కలవడం తదితర సమస్యలు వచ్చాయి. వీటికి కూడా సాధ్యమైనంత తొందరలో పరిష్కారం లభించనుంది.

# ఉపాధికి గండి

(మొదటి పేజీ తరువాయి..)

ఫలితంగా సుమారుగా రెండు దశాబ్దాల కిందట అప్పటి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బృహత్కర పథకం గ్రామీణ ఉపాధి హామీ పథకం. గ్రామీణ ప్రాంతాల్లోని శ్రమజీవులకు ఉపాధి కల్పించి వలసలు నివారించాల్సిన ఈ పథకం ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూలీల పనిదినాల్లో భారీ వ్యత్యాసంతో కోత విధించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు ఉసూరుమంటున్నారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 428 గ్రామపంచాయతీల్లో 1,43వేల జాబ్‌కార్డులు ఉండగా, దాని పరిధిలో 2,63వేల కూలీలు ఉపాధి



పొందుతున్నారు. ఇదిలా ఉండగా ... చేతి నిండా పని లభించడంతో పాటు వలసల నివారణకు ఉపయోగపడే ఈ బృహత్కరమైన పథకాన్ని నీరుగార్చే కార్యక్రమంలో భాగంగానే కూలీల పనిదినాలను సగానికి తగ్గిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘాలు పాలకుల పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. శ్రమజీవులతో పాలకులు చెలగాటం ఆడే దోరణికి చెక్ పెట్టాలని క్షేత్రస్థాయిలోని కూలీలు కార్యాచరణ పథకాలను రూపొందిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2021 -22 ఆర్థిక సంవత్సరంలో 34.51లక్షల పనిదినాలు కల్పిస్తే అదే 2022-23వ సంవత్సరంలో 28.06లక్షలు, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో 25.44లక్షలు, 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 27.49లక్షల పనిదినాలు కూలీలకు పనులు కల్పిస్తే అదే 2025 -26 ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల పనిదినాలు కుదించడంతో క్షేత్రస్థాయిలో అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా కడుపు నింపే ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీల పనిదినాలను సగానికి తగ్గించే ఉత్తర్వులు జారీ కావడంతో ప్రస్తుతం యాదాద్రి జిల్లాకు కేటాయించిన పనిదినాలు ఆరు మాసాల్లోనే ముగిసిపోయే పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. సాగునీటి వనరులు లేని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధి హామీ పథకం కూలీలకు చేతినిండా ఉపాధి కల్పిస్తుంది. ఇటువంటి మహోన్నతమైన పథకానికి గండి కొట్టే అవకాశాలు కనిపిస్తుండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనులను పెంచితే తప్పా గ్రామీణ ప్రాంతాల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద మౌళిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితి జిల్లాలో నెలకొంది. అలాగే నల్గొండ జిల్లాలో 2024 -25 ఆర్థిక సంవత్సరంలో రూ.139కోట్ల నిధులతో 71.20లక్షల పనిదినాలు కేటాయిస్తే ప్రస్తుతం 2025 -26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 38లక్షల పనిదినాలతోనే ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని ప్రభుత్వాల నుంచి క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు అందాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజానీకానికి చేతి నిండా పని లభించేలా ఉపాధి హామీ పథకంలో పనిదినాల సంఖ్యను పెంచుతూ వలసలను నివారించేందుకు పాలకులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# మేడే ..ఉత్సవాలను జయప్రదం చేయాలి

## సీఐటీయూరాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 28** 139 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వారసత్వంగా నిర్వహిస్తున్న మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. నందికొండ మునిసిపాలిటీ నాగర్జున సాగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కాళ్లగా మార్చారని, బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణకు పూను కుంటున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి వేసే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా మే 20వ తేదీన పది ట్రేడ్ యూనియన్లతో కలిసి దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ సమ్మెను ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక సంఘాలన్నీ సంయుక్తంగా జయప్రదం చేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు శక్తులకు అప్ప చెబుతుందని అన్నారు. జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుష నీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రజలకు రక్షణ కల్పించలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ తొలగించి ఉగ్రవాదాన్ని అరికడతామని చెప్పిన బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. ఈ విషయంలో ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కాశ్మీర్ ప్రజల మధ్యన మతచిచ్చు రగిలించేలా పరిస్థితిలు తీసుకొస్తున్నారన్నారు. జమ్మూ కాశ్మీర్ లాంటి సంఘటనలు పునరావృతం



కాకుండా చూడాల్సిన బాధ్యత కేంన్ద్ర పై ఉందన్నారు. కేంద్రంలో మోడీ తన సొంత ఎజెండా ఆర్ఎస్ఎస్ ఎజెండా ను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాడు అన్నారు. రాజ్యాంగంలోని చట్టాలను సమూలంగా మార్చివేసి లౌకిక విధానాల సూత్రాలను మార్చి వేస్తున్నారన్నారు. ప్రజల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. చత్తీస్ గడ్ లో ఆదివాసీలపై ఆగడాలను బూటకపు ఎన్కౌంటర్లను సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 1 నుండి 20వ తేదీ వరకు మేడే ఉత్సవాలు నిర్వహిస్తామని మే 1వ తేదీన ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహిస్తామన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల ను ప్రతిఘటన తెలియజేస్తూ మే 20 న నిర్వహించే జాతీయ సమ్మెకు ప్రతి ఒక్క కార్మికుడు మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, సి ఐ టి యు నాయకులు ఎస్ కే బషీర్, స్థానిక నాయకులు చిరు నాగర్జున, గోవిందరాజు, రోశయ్య తదితరులు ఉన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు

## : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:** టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తెలిపారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం హాలియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో సభ జరిగిందని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున సభకు హాజరయ్యారని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం ఎంతో ఆకట్టుకుందని ఆయన తెలిపారు. రాబోయే రోజులో అధికారంలో రావడం ఖాయమని కేసీఆర్ స్పష్టం చేశారని గుర్తు చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి భాగస్వాములైన నాయకులకు, కార్యకర్తలకు, తెలంగాణ అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, బి.ఆర్.యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, తిరుమలగిరి (సాగర్) మండలం మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, అంజాద్ ఖాన్,3వ వార్డ్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య, హాజరి గూడెం గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ జలీల్, సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో పారదర్శకత కు ప్రాధాన్యం

*హాలియా,(గుర్రంపూడ్) ప్రభాతవార్త, ఏప్రిల్ 28:*



వడ్ల సేకరణ లో పారాదర్శకత కు ప్రాధాన్యం ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ మిల్లర్ల కు స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన గుర్రం పొడ్ లో ధాన్యం లోడ్ లారీని ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వెళ్తున్న లారీల ట్రక్ షీట్ ల విషయంలో కొన్ని మిల్లు లు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నట్టు ఫిర్యాదు లు, ఆరోపణలు వస్తున్నాయని ఇలా ఇష్టా రాజ్యాంగా వ్యవహరించే మిల్లు ల కు షో కాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని రఘునందన్ హెచ్చరించారు. లారీల్లో రవాణా అవుతున్న సరకు ఎక్కడిది , ఎక్కడికి వెళ్తుంది, సరైన పత్రాలు ఉన్నాయా అన్న కోణంలో ట్రక్ షీట్ ను తనిఖీ చేసినట్టు రఘునందన్ వివరించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల లో రైతుల వద్ద హమాలీలు అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని రఘునందన్ హెచ్చరించారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

## ...బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజుగౌడ్



**గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:** పహల్గామ్‌లో పర్యాటకులపై దాడిచేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బిజెపి కిసాన్ మోర్చా గట్టుప్పల్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాజుగౌడ్ డిమాండ్ చేశారు. పర్యాటకులను కాల్చి చంపడం మానవత్వానికి విరుద్ధమైన ఘాతుక చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఉగ్రవాదాన్ని అంత మొందించాలని, ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

# కరాటే లో ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థికి ప్రశంసలు

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయ కులు కంచర్ల లక్ష్మణ చారి కుమారుడైన కంచర్ల వివేక్ కారుణ్య 7 వ తరగతి విద్యార్థి ఇండో నేపాల్ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ కరాటే లో ఛాంపియన్షిప్ సాధించి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించాడు, ఈ మేరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీలలో కేవలం మూడు నిమిషాలలో 300 పంచులు కొట్టి తన ప్రతిభ చాటాడు, అందర్నీ అబ్బురపరిచిన విద్యార్థి వివేక్ కారుణ్యకు ఈ సందర్భంగా నిర్వాహకులు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంస పత్రాన్ని అందజేశారు, కరాటే లో సత్తా చాటిన విద్యార్థి వివేక్ కారుణ్యను వివేకానంద పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు ప్రశంసించారు,

## నేరాలు-దారుణాలు

# విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 28 ప్రభాత వార్త:*



విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. సోమవారం మండలంలోని గట్టు సింగారంలో రైతు మద్ది ధనంజయ్ కు చెందిన గేదె మేత మేస్తూ నీటి కొరకు మూసీ వాగులోకి వెళ్లింది. వాగులో ఉన్నవ్వోరు మోటార్ విద్యుత్ సరఫరా కోసం వేసుకున్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.70వేల విలువైన గేదె మృతి చెందిందని, తనకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం.

*త్రిపురారం.ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన గోలి శీను సంబంధించి గడ్డి వాము సోమవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని బాబు సాయి పేట రోడ్ లో గల గోలి శీను తమ గేదెల మేత కోసం సుమారు 300 కట్టలతో గడ్డివాము వేయ గా షార్ట్ సర్క్యూట్ మంటలకు గురవడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారమే ఒక ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పి వేసినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్లు తెలిపారు

# సర్క్యూట్ తో పాడి గేదే మృతి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి అనుముల రఘుపతి రెడ్డి పాడిగేదే సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మర ణించింది. బాధితుడు తెలిపిన ప్రకారం బెజ్జి కల్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన మెరుగు వెంకటయ్య పొలంలో మేతకు వెళ్లిన పాడి గేదే విద్యుత్ తీగలుతగిలి మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి మండల పశు వైద్యాధికారి చందూరి నాగేంద్ర, విద్యుత్ సిబ్బంది చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనా మ నిర్వహించారు. ఈ ఘటనలోసుమారు 80 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గట్టుప్పల్‌లో గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం విజయవంతం

*గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలం శేరిగూడెంలో బిజెపి మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప ఆధ్వర్యంలో గావ్ చలో..బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్తులకు వివరిస్తున్నామని ఎల్లప్ప తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపి అన్ని గ్రామాల్లో పోటీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చిలువేరు దుర్గయ్య,ఏలే మారయ్య,పగిళ్ల శీను,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

*అనంతగిరి ఏప్రిల్ 28 ప్రభాత వార్త :*

అనంతగిరి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి కిష్టాపురం గ్రామ ఫీడర్ కు మంగళవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సీతారాం ప్రకటన ద్వారా తెలిపారు.చెట్ల కొమ్మలను తొలగించేందుకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని,రైతులు,ప్రజలు వ్యాపారస్తులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## వీధి కుక్కలు దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు





*అనంతగిరి ఏప్రిల్ 28 ప్రభాత వార్త:*

ఆడుకునే చిన్నారులపై వీధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేశాయి.ఈ ఘటన పరిధిలోనీ త్రిపురవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలో ఆడుకుంటున్న చిన్నారులపై విచక్షణారహితంగా వీధి కుక్కలు దాడి చేశాయి.వీధి కుక్కల దాడిలో ఐదేళ్ల బాలుడు,బాలిక తీవ్రంగా గాయాల పాలయ్యారు.చిన్నారులను వీధి కుక్కలు తీవ్రంగా గాయపరచడం తో కుటుంబ సభ్యులు హాస్పటల్ కు తరలించారు.గ్రామంలో వీధి కుక్కలు విచక్షణారహితంగా చిన్నారులపై దాడి చేస్తుండడం పట్ల ప్రజలందరూ తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.వీధి కుక్కలు ఇష్టా రీతిగా స్వైర విహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు అసహనం వెలిబుచ్చుతున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుండి తొలగింపు

*మఠంపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త.*

మండలంలోని మంచాతండ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతురవిని విధుల నుంచి తొలగిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు వివరాల్లోకెళ్తే మఠంపల్లి మండలం మంచా తండ గ్రామానికి చెందిన మాలోత్ రవి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం కింద జరిగిన పనులలో భాగంగా మస్టర్లు ఫోర్జరీ చేసినందుకుగాను విధుల నుంచి తొలగిస్తూ ఎంపీ ఓ మరియు టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ కు షోకేస్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో కార్యాలయం వారు తెలిపారు

## పండ్లను కార్బైడ్ రహితంగా మగ్గించాలి

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

పండ్ల రకాలైన మామిడి, అరటి, బొప్పాయి, సపోట, పనస తదితర కాయలను కార్బైడ్ రహితంగా మగ్గించాలని వాటి ఆవశ్యకతను జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న తెలిపారు. సోమవారం మాట్లాడుతూ జిల్లాలో 75,609ఏకరాల్లో ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ పంటలు సాగులో ఉన్నాయని సాధారణంగా పండ్లు చెట్టుమీద తయారైన తర్వాత కోత కోస్తారు. ఇందులో మాగబెట్టడానికి అవసరం ఉన్న పండ్లు, మాగబెట్టడానికి అవసరం లేని పండ్లుగారెండురకాలుఉంటాయి.

-పండ్లు మాగబెట్టే పద్ధతులు:వరిగడ్డి, ఎండు ఆకులు, గాలిచొరబడని గదుల్లో ఉంచి మాగబె ట్టాలన్నారు. వెల్డింగ్‌లో ఉపయోగించే కాల్షియం కార్బైడ్ ద్వారా విరివిగా పండ్లను మాగబెడుతున్నారని దీని వల్ల చాలా చెడు జరుగుతుందన్నారు.

-కాల్షియం కార్బైడ్ వాడితే కలిగే నష్టాలు: కాయలు పక్వానికి రాక ముందే చెట్లనుండి కోసి కల్షియం కార్బైడ్‌తో కృత్రిమంగా మాగబెడుతుంటారని దీని వల్ల పండ్లు లేతపసుపు రంగుతో పైపైన పక్వానికి వచ్చినట్లు కనిపించినప్పటికీ వాటిలో తీపిదనం ఉండదని, నాణ్యత లోపిస్తుందని, పుల్లగా ఉంటాయని అనారోగ్యానికి దారితీస్తాయన్నారు. కాల్షియం కార్బైడ్ నీటితో సంయోగం చెందినప్పుడు వెలువడే వాయువుతో మాగించిన పండ్లను తిన డం వలన నరాల బలహీనత వచ్చే అవకాశం ఉందని, జ్ఞాపకశక్తి కోల్పోవడం, కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ కాల్షియం కార్బైడ్‌ను సాధారణంగా పరిశ్రమలలో లూబ్రికేంట్స్‌గా సుమారు 2000డిగ్రీల ఉష్ణోగ్రత కోసం వాడుతారన్నారు. తద్వారా బరువు నష్టం 10-13శాతం కంటే ఎక్కువ బరువు కోల్పోతుంది. బరువు నష్టం 7-10శాతం కంటే తక్కువ గిరాకి రోజురోజుకి తగ్గు తుంది. మాగబెట్టడానికి ఖర్చు ఎక్కువ తక్కువ రవాణా నష్టం ఎక్కువ, తక్కువ రైతులు అధికన దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి కొరకు మేలైన యాజమాన్య పద్ధతులైన మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు, పంట మార్పిడి, నూతన రకాల సాగు, అధిక సాంద్రత గల మొక్కలు నాటుట, కత్తిరింపులు, ఫర్టిగేషన్, వేప నూనె వాడకం, సేంద్రియ పద్ధతులు, పండ్ల కోత, సార్టింగ్, గ్రేడింగ్, ప్లాస్టిక్ బుట్టల వాడకం మొదలైనవి పాటించాలన్నారు.

## హమాలి చార్జీలు చెల్లించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు కాంటాలు వేసిన ధాన్యానికి హమాలీ ఖర్చులు మొదట్లో ప్రభుత్వమే భరించిందని పలు సీజన్లుగా హమాలీ ఖర్చు చెల్లించకపోవడంతో రైతులే హమాలీలకు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. దీంతో రైతులపై భారం పడుతుందన్నారు. ఈ సీజన్లోనైనా హమాలి చార్జి ప్రభుత్వము చెల్లిస్తుందేమోనని ఆశించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. గతంలో క్వింటాకు హమాలీ చార్జీ 32 రూపాయలు ప్రభుత్వము చెల్లించిందన్నారు. హమాలీల ఛార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తే రైతులపై భారం తగ్గుతుంది అన్నారు. హమాలీల చార్జీలు నేరుగా ఖాతాల్లో జమ చేస్తే బాగుంటుందన్నారు. లేనిపక్షంలో రైతుల చెల్లించాలంటే ఎంతో భారం పడి ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు హమాలి ఖర్చు అధికమవుతుందన్నారు.

## కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు.



*కోదాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. స్ప్లెండర్ ఎలెక్ట్రిక్ కంపెనీ జరిపిన ప్రాంగణ ఎంపికలో 12 మంది విద్యార్థులు నియమితులైనట్లు తెలిపారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 3.5 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ అనీస్ పాషా, ప్రశాంతి, టెక్నికల్ హెడ్ సంజీవ్ లు తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ అభినందించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, సెలెక్ట్ అయిన విద్యార్థులను కోర్ కంపెనీ లో ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఏజాజ్ అధ్యాపక మిత్రులను యాజమాన్యం అభినందించింది.

## వీధి కుక్కల దాడిలో పలువురికి గాయాలు

*కోదాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*



పట్టణంలోని 18వ వార్డులో సోమవారం వీధి కుక్కల స్వైర విహారంతో పదిమందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వార్డులో గత కొన్ని రోజులుగా వీరి కుక్కలు ఇష్టానుసారంగా తిరుగుతున్నాయన్నారు. సోమవారం ఆ కుక్కలలో ఒక పిచ్చికుక్క పదిమందిపై దాడి చేసినట్లు తెలిపారు. వారిలో ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించిన అనంతరం పిల్లల పరిస్థితి విషమంగా ఉండటంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. మున్సిపాలిటీ వారు వీది కుక్కల విషయంలో తక్షణమే స్పందించి ప్రజలను కాపాడాలన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత




*అనంతగిరి ఏప్రిల్ 28 ప్రభాత వార్త :*

అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రా రాష్ట్రం జగ్గయ్యపేట మండలంలోని మల్కాపురం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహించి నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేశామని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## విశ్వకర్మ యోజనపథకాన్ని వినియోగించుకోవాలి



*నడిగూడెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో (పోస్ట్ ఆఫీస్) కేశవపురం గ్రామానికి చెందిన శివరాత్రి రమేష్ కు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన టూల్ కిట్టు సోమవారం అందజేశారు. గతంలో రమేష్ 4500 రూపాయల స్టయిఫండ్ లక్ష రూపాయల రుణాన్ని పొందినాడు .ఈ కార్యక్రమంలో కేశవపురం సిఎస్సి సెంటర్ నిర్వాహకుడు మేకల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంచి ఆలోచనతో కుల ,మత ,వర్గ పార్టీతో సంబంధం లేకుండా చేతి వృత్తులకు సంబంధించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టాడు అన్నారు. అప్లై చేసుకున్న వారికి వారి వృత్తిపై ఏడు రోజుల ట్రైనింగ్ పాటు తోపాటు 4500 స్టైపండు ఇస్తూ మరియు వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి వారికి 40 పైసల వడ్డీతో లక్ష రూపాయలు రుణం అందిస్తూ వారికి పదిహేను వేల రూపాయల సామాగ్రిని ఇస్తూ ఎంతోమంది ఆర్థికంగా బలపడడానికి చేయూత అందిస్తున్నాడు. ఇంకా ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారి అభివృద్ధికి తోడ్పడుతున్నాడని తెలియజేశాడు. ఈ సందర్భంగా రమేష్ సంతోషాన్ని వ్యక్తం చేసినాడు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ కు చెందిన హైమద్, కావ్య శ్రీ, రాందాస్, వీరస్వామి పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

*నడిగూడెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*



ప్రపంచ కార్మికుల పర్వ దినోత్సవం మే డే ను మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలో ఎర్రజెండా ఎగరవేసి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు, సిపిఎం కార్యకర్తలు, ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడ వాడలా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగరవేసి జయప్రదం చేయాలని కోరారు.ప్రపంచవ్యాప్తంగా కులాలకి మతాలకి అతీతంగా జరుపుకునే పండుగ మేడే అని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి,శ్రమ దోపిడీ నుండి ప్రజలకు విముక్తి కావాలని పోరాటం చేసిన రోజే మేడే అని ఆయన అన్నారు.రోజుకు 8 గంటల పని దినం కోసం 1880 నుండి సాగిన పోరాటం 1886 మే 1న అమెరికా నడి బొడ్డున వున్న చికాగో నగరంలో జరిగిన మహత్తర ప్రదర్శనలో పెట్టుబడిదారుల యాజమాన్య గుండాలు జరిపిన కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డలే ఎర్రజెండాలై నేటికీ ప్రతి మేడే రోజున ఎర్రజెండాలను ఎగరవేస్తున్నామని అన్నారు. మండలం లోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, మరియు సిపిఎం కార్యకర్తలు మేడే దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మాజీ వైసీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్కే లతీఫ్ బాబు, మల్లె వెంకన్న, పి అనిఫ్, సంపత్ పిచ్చయ్య, కేశ గాని భద్రయ్య, మాతంగి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

## ప్రజలకు ఇచ్చిన హామీలు నీటి మూటలేనా
## సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది, ప్రజలను పోరాటాలలో పాల్గొనేలా చైతన్యం చేసేది ఎర్రజెండా కే సాధ్యమని సిపిఎం మాజీ ఎమ్మెల్సీ, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ నుండి వందలాది మందితో ప్రారంభమైన ప్రజా సమస్యల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాద అధ్యక్షతన మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో విఫలమైందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు రావాల్సిన వాటాలను నిరక్ష ్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయి పేద ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాధత్వం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని, దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని ఏర్దేవ చేశారు.పహల్గామాలో జరిగిన దాడి కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగానికి సంబంధించిన నిరక్ష ్యం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పరిపాలనను కొనసాగిస్తున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటి రెండు తప్ప మిగతా హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. గ్రామాలలో అనేకమంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు చేసిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే బస్వాపూర్ రిజర్వాయర్, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, గంధమల్ల, శివన్నగూడెం ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం ద్వారా సాగునీరు అందుతుందని. జిల్లాలో మెరుగైన వైద్యం కరువైందని జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని, అందుబాటులో ఉన్న ఎయిమ్స్ పూర్తిస్థాయి వైద్యం అందక గాంధీ, ఉస్మానియా లాంటి ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉందని అన్నారు. వరి పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు నష్టాల బారిన పడ్డారని వారికి నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించిన వారికి కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం, ఎండి పాషా, బొల్లు యాదగిరి, గంగదేవి సైదులు,మద్దెల రాజయ్య, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, కోట రామచంద్రారెడ్డి, రాగీరు కిష్టయ్య, బల్గురి అంజయ్య, గోశిక కరుణాకర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, దొంతగాని పెద్దలు, ధోనురి నర్సిరెడ్డి, మంగ నరసింహులు, కళ్ళెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు దూపటీ వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, గాడి శ్రీనివాస్, పోతరాజు జహంగీర్, ర్యకాల శ్రీశైలం, కొల్లూరి ఆంజనేయులు, మునుకుంట్ల లెనిన్, దుబ్బాక జగన్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

*..బీబీనగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష ్యమని ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ అన్నారు.మండలంలోని కొండమడుగు గ్రామంలో జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష ్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని అంబేద్కర్, గాంధీ లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాల గౌడ్,మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు పెంటపోయిన రాము, కడెం అశోక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కడెం బక్కయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శేషు హనుమంతరావు, మొలగరం పాండు, భువనగిరి రాజయ్య, ఎరుకలి బిక్షపతి,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, పెంట బోయిన వేణు, చిక్క గూడెం మహంకాళి, నర్సింగ్ రావు, కడెం వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శ ఎండి అఫ్రోజ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల ప్రేమ్ రాజ్, భువనగిరి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ అరిగే శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్, బిసి సెల్ అధ్యక్షులు దూడల భరత్, యూత్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి పెంటయ్య, బాలబోయిన సురేష్, భువనగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

:కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు.సోమవారం పట్టణ కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వరం చేస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాల.ను రద్దు చేయాలని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, సహాయ కార్యదర్శులు కూరేళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పల్లె శ్రీనివాస్, పుట్ట రమేష్, కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ, దాసరి లక్ష్మయ్య, పాపగళ్ల శంకరయ్య, ముదిగొండ బస్వయ్య, గౌరవంతల శ్రీనివాస్, పురుగుల రవి,తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి సిమెంట్ బెంచీల బహుకరణ

*మోత్కూర్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయానికి కీర్తిశేషులుబంధారపు లింగయ్య, పిచ్చమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు బంధారపు శేఖరు సోమవారం సిమెంట్ బెంచ్ లను బహూకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి బహుకరించినందుకు సంతోషంగా ఉందని బంధార పు శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య, బయని రాజు, బందెల రవి, బద్ది శెట్టి సతీష్, కూరెళ్ళ కుమారు, తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న భూభారతిపై అవగాహన సదస్సు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి తహసిల్దార్ అంజిరెడ్డి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



ఈనెల 30 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుక వచ్చిన నూతన రైతు చట్టం తెలంగాణ భూభారతి 2025 పై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారని, బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు రైతు లందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఉగ్రదాడిలో మరణించిన మృతులకు కొవ్వొత్తుల నివాళులు

*మోత్కూర్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తుల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి తీవ్రంగా ఖండిస్తున్నామని మరణించిన మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరారు. చనిపోయిన అమాయక ప్రజలు వారి కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో చెడే ప్రవీణు, కురుమేటి రాజు, మందుల శ్రీకాంత్ ముక్కెర్ల సోమయ్య లక్ష్మను, కురాకుల శ్రవణం, మందుల సురేష్, గుండు శ్రీను శేఖరా చారి, మెంటరాజు జిక్కి, కూరెళ్ల నరేష్ గంధ మల్ల ప్రకాష్, వెంకన్న, కాశీం, సునీల్ ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పాల్గొన్నారు.

# దొంగల ముప్పు

..ప్రజలకు పోలీసుల సూచనలు

...ఎస్ఐ గుత్త వెంకట్‌రెడ్డి హెచ్చరిక

**గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:** వేసవి సెలవుల నేపథ్యంలో మండలంలో దొంగతనాల నివారణకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు గట్టుప్పల్ ఎస్ఐ గుత్త వెంకట్‌రెడ్డి తెలిపారు.సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వేసవిలో పెళ్లిలకు,విహార యాత్రలకు వెళ్లే సందర్భంలో ఇంటికి తాళం వేసి ఉండటంవల్ల దొంగలు అవకాశంగా చేసుకుంటారని హెచ్చరించారు.




ప్రజలకు సూచనలు:

ఎక్కువరోజులపాటు ఇంటిని ఖాళీగా వదిలి వెళ్లేవారు విలువైన వస్తువులు,నగదు,బంగారు ఆభరణాలను ఇంటిలో ఉంచకుండా బ్యాంకు లాకర్లు లేదా విశ్వసనీయ వ్యక్తుల ఇంటిలో భద్రపరుచుకోవాలి.ఆరుబయట నిద్రించేవారు బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. కాలనీలు, కూడళ్లు,షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. తరచూ మొబైల్ యాప్ ద్వారా వీక్షించాలి. అనుమానితుల కదిలికలు గమనించి వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలి. ఊరికి వెళ్లేటప్పుడు సమాచారం నమ్మక మైన వ్యక్తికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలి. పెళ్లిళ్ల వంటి కార్యక్రమాల్లో బంధువుల్లా మెలిగి దొంగతనాలు చేసే గ్యాంగ్‌లపై అప్రమత్తంగా ఉండాలి.ఒంటరిగా రోడ్లపై వెళుతున్న మహిళలను టార్గెట్ చేసే స్నాచర్లపై జాగ్రత్తగా ఉండాలి.తద్వారా పోలీస్‌శాఖ సూచనలు పాటిస్తూ దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ గుత్త వెంకట్‌రెడ్డి కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకే ఇవ్వాలి

...జెర్రిపోతుల ధనుంజయ

**చండూరు రూరల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు.సోమవారం చండూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించి డిప్యూటి తహసీల్దార్‌కు మెమొరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా నేర్మట గ్రామంలో సుమారు 200మంది ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.కాగా గ్రామాల్లో కొంతమందిని మాత్రమే ఇండ్లకు ఎంపిక చేస్తున్నారని,మిగతా నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.మండలంలో వివిద గ్రామాల్లో ధరఖాస్తు చేసుకున్నారని నిరుపేదలను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వికలాంగులకు రూ.6వేలు,2 వేలు ఫించన్ ఉన్నవారికి 4వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన



వారికి ఇవ్వకుండా అనర్హులను ఎంపిక చేస్తున్నారని,ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేవిదంగా చొరవ తీసు కోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య,బల్లెం స్వామి,నారపాక శంకర్,ఈరగట్ల నరసింహ, నారపాక నరసింహ, శంకర్, మల్లయ్య, బొమ్మగోని యాదయ్య, శ్రీహరి, యాదయ్య, రమేష్,నారపాక అండాలు, మనోహర్, లింగమ్మ, ముత్తమ్మ, లక్ష్మమ్మ, సోనగోని లక్ష్మమ్మ, సరిత,నారపాక యాద్మ, మల్లమ్మ, పాల్గొన్నారు.

## మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలి

...సిఐటియు

*మర్రిగూడ,28ఏప్రిల్,ప్రభాతవార్త:*




ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మర్రిగూడ మండలంలో వివిద గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగురవేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు.సోమవారం సిఐటియు కార్యాలయంలో జనరల్‌బాడీ సమావేశం కామ్రేడ్ నక్క నరసింహ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8గంటల పని విధానంకోసం,కార్మికుల హక్కులకోసం జరిగిన మహత్తరమైన పోరాటం అమరవీరుల స్ఫూర్తితో అవతరించిన ఎర్రజెండా ప్రపంచ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు.నేటి పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బిజెపి విధానాలపై రైతులు,కార్మికులు పెద్ద ఎత్తున్న పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మేడే సందర్భంగా మర్రిగూడ మండలంలో సిఐటియు ఆఫీస్ నుండి చౌరస్తా వరకు కార్మికుల ర్యాలీ ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎర్ర జెండాలు ఎగురవేసిఇ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు నక్క నరసింహ,పగిళ్ల రామచంద్రం, చేతివృత్తిదారుల మండల నాయకులు సల్వోజు రామలింగాచారి,ఏరుకొండ రాఘవేంద్ర, ఏరుకొండ లచ్చయ్య,ఏరుకొండ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా ,అమరులైనవారి ఆత్మశాంతికి

...కొవ్వొత్తుల ర్యాలీ

*చండూరు,28ఏప్రిల్,ప్రభాతవార్త:*



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసన తెలుపుతూ, దాడిలో మృతి చెందినవారికి ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ సోమవారం నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చండూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు చండూరులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదుల చర్య హేయమైనదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల జానయ్య,తడకమల్ల శ్రీధర్, తాడిశెట్టి సంతోష్,ఆర్మవైశ్య చండూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమం విజయవంతం

*గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:*

హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు,మాస్టర్ డి.నాగేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చీఫ్ ఆర్గనైజర్ విటల్ మాస్టర్ నేతృత్వం వహించారు.ముఖ్య అతిథిగా ప్రముఖ సినీతార,ప్రజా కళ్యాణ సేవాకర్త సోనుసూద్ విచ్చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సుమారు 2వేలమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇది ప్రపంచ రికార్డుగా నమోదు చేయడం లక్ష్యంగా నిర్వహించబడింది.







## రాష్ట్ర ర్యాంకు లో పేదింటి విద్యాకుసుమం

*మునుగోడు ఏప్రిల్ 28 ప్రభాత వార్త*



మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో వృత్తి విద్య కోర్సును పూర్తిచేసి 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు.ఈ నెల 26వ తారీఖు శనివారం రోజున హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు.సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు.విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 202425 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం ఉపాధ్యాయులేనని వారిని పొగడారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్,బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు,మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రంలో బిజెపి నాయకుల పర్యవేక్షణ

*గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలంలోని తెరటిపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ,మండల నాయకులు సోమవారం పర్యవేక్షించారు.రైతులు ఎంతో కష్టపడి బోర్ల సాగుచేసిన పంటలను,ఎండిపోయిన బోర్లమద్య కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంటలను కొనుగోలు చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటంపై బిజెపి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రైతులను ఆదుకోవడానికి తక్షణమే అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని బిజెపి డిమాండ్ చేసింది.అకాల వర్షానికి పంట తడిచిన పక్షంలో ఆ భాధ్యత పూర్తిగా అధికారులదేనని స్పష్టం చేశారు. కిసాన్ మోర్చా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కుండెం శ్రీశైలం,పగిళ్ల శ్రీనుల ఆధ్వర్యంలో ఈ పర్యవేక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప,జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాగులగాని శ్రీను,ఏలె మారయ్య,భీమగాని జంగయ్య, పగిళ్ల శంకర్,వర్కాల నరసింహ,మండలి శేఖర్,బూత్ అధ్యక్షులు కట్ట యాదగిరి,దెందే నాగరాజు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

**అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి**



**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటి వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీ వోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయా లన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గ దర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించా లని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయా లన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభ జించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరు పేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ లో సీఎంఆర్ ధాన్యం దించుకోలేము

**ధాన్యం దించుకోవాలని అధికారుల ఒత్తిడి**

**అధికారుల ఒత్తిడితో దించుకుంటే నష్టాలు తప్పవు**

**గ్రీవెన్స్ లో కలెక్టర్కు విన్నవించిన రైస్ మిల్లర్లు**



**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రబీ సీజన్లో సీఎంఆర్ ధాన్యం దించు కోలేమని, ఒకవేళ దించుకుంటే పూర్తిస్థాయిలో నష్టపోయే పరిస్థితి ఉందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యం లో సోమవారం ములుగు గ్రీవెన్స్ లో కలెక్టర్కు వినతిపత్రం అందజేయ జేశారు. రబి సీజన్ కు సంబంధించిన ధాన్యం నుండి కేవలం ఎప్పుడైనా బాయిల్డ్ బియ్యం మాత్రమే ఇచ్చే వాళ్ళం కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ కాలంలో వచ్చే సన్నధాన్యం నుండి సన్న బియ్యం ఇవ్వాలని మిల్లర్లు కూడా రా రైస్ ఇవ్వాలని నిబంధనలు పెట్టింది. కానీ ఈ కాలంలో వచ్చేటువంటి ఇక్కడ పండించే ప్రతి రైతుకు బాయిల్డ్ బియ్యం అవుతాయి రా రైస్ కావు అని ప్రతి ఒక్కరికి తెలుసు అయినను సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేసి దిగుమతి చేసుకొని రా బియ్యం పెట్టాల్సిందే అని ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ ని కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైస్ మిల్లర్ వచ్చి ఇప్పుడు వచ్చే దాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేము అని అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం దించుకుంటే పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఉందని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసో సియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపా ధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రగోతం, సహాయ కార్యదర్శి డేగల భద్రయ్య, వియన్ రెడ్డి మరియు జిల్లాలోని సీనియర్ రైస్ మిల్లర్లు అందరూ పాల్గొన్నారు.

# కెసిఆర్ని విమర్శించే స్థాయి మంత్రి సీతమ్మకు లేదు

**ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు.**

**టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**

**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు మండల అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి!! మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ నిన్న జరిగిన కేసీఆర్ స్పీచ్ లో పసలేనప్పుడు ఉలికిపాటు ఎందుకు సీతమ్మ పసలేనిది కేసీఆర్ స్పీచ్ లో కాదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పస లేదు. సీతమ్మ రైతు రుణమాఫీ ఏమైంది, రైతు బంధువు ఏమైంది, మహిళలకు 2500 రూపాయలు ఏమైనాయి మంత్రి సీతమ్మ గారు ఇవేం గుర్తుకు లేకుండా మాట్లాడడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీ ఫ్రీ బస్ పథకానికి వ్యతిరేకం కాదు. నీవు సానుభూతి రాజకీయాలు చేయకు. ఫ్రీ బస్ పథకం అమలులో మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడుతుందే తప్ప, మరొకటి కాదు.. అధికారంలోకి వచ్చాక సీతమ్మ పెద్ద పెద్ద కార్ల కాన్వాయ్ లో ప్రయాణిస్తే ఏం తెలుస్తది మహిళల సమస్యల గురించి ఎప్పుడైనా చర్చించావా? ములుగు నియోజకవర్గంలో మేము పనులు చేస్తే మీరు శంకుస్థాపనలు చేయడం తప్ప మీరు చేసింది ఏమి లేదని బడే నాగజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాస మల్ల సురేందర్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రరమణయ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, మెరుగు సంతోష్, ఇరుప విజయ, పుర్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు.






## రేపటి నుంచి సాయి మందిరం వార్షికోత్సవం

*ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 28*



నకిరేకల్ పట్టణంలోని ఐశ్వర్య సాయి మందిరం 18 వ వార్షికోత్స వాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి, ఈ వేడుకలు రెండు రోజులపాటు వైభవంగా జరగ నున్నాయి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ట్రస్ట్ సభ్యులు చలువ పందిళ్ళు కూడా ఏర్పాటు చేశారు, వివిధ జిల్లాల నుంచి భక్తులు పరిసర ప్రాంత ప్రజలు సందర్శిస్తున్నారని ఆలయ ట్రస్టు చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు తెలిపారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర నాయకులు దైద రవీందర్



**నకిరేకల్ .ఏప్రిల్ 28. ప్రభాత వార్త** నియోజకవర్గం పరిధిలోని చీమల గడ్డ కి చెందిన ఒంటెపాక అర్జున్ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఎస్సీ కాలనీకి చెందిన వంటేపాక జానీ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి మెడిసిన్ కోసం ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులువారితో పాటు వంటేపాక యాదగిరి, చనగోని రాజశేఖర్ గౌడ్, నల్లగొండ మహేష్, వంటేపాక సతీష్, నక్షత్ , నకిరేకంటి మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కంట్లమయ్య దేవాలయంలో నామినేషన్ దాఖలు చేసిన గౌడ సంగం నాయకులు

*నకిరేకల్ ఏప్రిల్ 28 ప్రభాత వార్త*

నకిరేకల్ మున్సిపాలిటీలోని కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు శివాలయంలో పూజ నిర్వహించి అనంతరం మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజితశ్రీనివాస్ ఆధ్వర్యంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు చెవుగోని నాగయ్య గౌడ్ , చెవుగోని వెంకన్న గౌడ్ , కొండ వెంకన్న గౌడ్ , మల్లెబోయిన దశరథ , కొండ శ్రీను గౌడ్ , తండు వెంకన్న గౌడ్ , కొండ యాదమ్మ , తలారి వీరమ్మ , బొప్పని సైదులు అనంతరం ర్యాలీగా శివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం మీదుగా తాటికల్ రోడ్డు వెంబడి గల కంట్లమయ్య దేవాలయం వద్దకు వెళ్ళి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

*చొప్పదండి ప్రభాతవార్త*

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు ఈ మేరకు రుక్మాపూర్ గ్రామానికి చెందిన లంక రమాదేవి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు అర్హులకు కాకుండా అనరులకు కేటాయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు గ్రామ కార్యదర్శి కారోబార్ నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు

# అమరవీరుల స్మారక భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ. ఏప్రిల్ 28. ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవన పున నిర్మాణం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యతిదిగా మంత్రి కోమటి రెడ్డి .వెంకట్ రెడ్డి . యం.యల్.సి శంకర్ నాయక్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఎఎస్ తో, కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవనాన్నీ నూతన హంగులతో తీర్చి దిద్దినందుకు జిల్లా పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన




ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి. ప్రతి ఫౌండేషన్. సీఈఓ .గోన రెడ్డి .నల్గొండ. డీఎస్పీ. శివరామిరెడ్డి. ఏ.ఆర్. డి. ఎస్పి. శ్రీనివాసులు. సి.ఐ.లు. రాఘవ రావు .రాజశేఖర్ రెడ్డి. ఆది రెడ్డి. రాజశేఖర్. కొండల్ రెడ్డి ఆర్.ఐ .సంతోష్ మాజీ మున్సిపల్ చైర్మన్. బుర్రి శ్రీనివాస్ రెడ్డి .ఎస్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లాలో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న జిల్లా మంత్రులు

**తిప్పర్తి నుండి భారీ బైక్ ర్యాలీ పాశం నరేష్ రెడ్డి బద్ధం సుధీర్**



**ఏప్రిల్ 28 ప్రభాత వార్త తిప్పర్తి** నల్లగొండ నియోజకవర్గం లోని లిఫ్టు ఇరిగేషన్లు మరియు కలెక్టర్ ఆఫీస్ లో అదనపు భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి విచ్చేయుచున్న. సందర్భంగా నల్లగొండలో మంత్రులకు స్వాగతం చెప్పడానికి తిప్పర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో నల్లగొండకు బయలుదేరారు. వివిధ గ్రామాల నుండి వందల సంఖ్యలో బైకులలో నల్లగొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనల్లగొండ దీదిది అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, తిప్పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ కలలను నిజం చేస్తూ..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కి పెద్దపీట వేస్తున్నదని అన్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన ఔ!!తీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, నల్గొండ జిల్లాలో రోడ్ల అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేయిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణం చేపడుతున్నారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని రైతాంగం కోసం సాగునీరు సదుపాయాలను మెరుగు పరుస్తున్నారు. సాగు నీటి కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అనేక కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నారు. ప్రారంభించిన పథకాలను పూర్తి చేయడానికి నిధులు విడుదల చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా మంత్రులు జిల్లాలో అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారు. నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేస్తున్న మంత్రులకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ ఎంపిటీసీ పల్లె ఎల్లయ్య, కిన్నెర అంజయ్య .ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆదిమల్ల సురేష్, ఆదిమూలం ప్రశాంత్, కుక్కల రమేష్ రెడ్డి, గుండు శ్రీను, జాకటి భాస్కర్, వంగూర గిరి, బత్తుల సోమరాజు, నూకల శ్రీను, గౌస్, నేదునూరి గోపి, శరత్, జావేద్, గుండెబోయిన సైదులు, చెరువుపల్లి రాము, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో మేడే జరుపుకోవాలి

...నూనె వెంకటేశ్వర్లు




**చింతపల్లి,28ఏప్రిల్,ప్రభాతవార్త:** 139వ మేడేను అమరవీరుల స్ఫూర్తితో జరుపుకోవాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో మేడే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ అమెరికాలో చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిసిన పోరాట దినత్సోవమే ఈ మేడే జరుపుకుంటున్నా రన్నారు. కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న అనేక కార్మిక చట్టాలను, హక్కులను రద్దు చేసి పని గంటలను కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా 12గంటల పని మార్చడానికి కేంద్రం లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కనీస వేతనం, పనిభద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు లేవని, కనీస వేతనాలకు నోచుకోక వారు దుర్భద జీవితాలను కొనసాగిస్తున్నారని, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్స్‌ను క్రమబద్దీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కోశాధికారి ఎండి జావిద్, ఏఐఎస్‌యఫ్ డివిజన్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ శంషొద్దిన్, సిద్దె వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, పోలే హరికృష్ణ, యాచారం యాదయ్య, వెంకటయ్య, ఆదిమల్ల యాదయ్య, ఆడెపు రాములు, జనీగల లింగమయ్య, ఆదిమల్ల రామస్వామి, ఆదిమల్ల పుల్లయ్య, మేకల వెంకటయ్య, వాకిటి యాదగిరి, వాకిటి నరసింహ, ఎంట్ల పర్వతాలు, రామకృష్ణ, నల్ల వెంకటయ్య, పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ఓ యజ్ఞం

...మిల్లర్ల ఇష్టారాజ్యం తగదు

...మాచన రఘునందన్

**చింతపల్లి,28ఏప్రిల్,ప్రభాతవార్త:** ధాన్యం సేకరణ ఓ యజ్ఞం అని, ప్రతి ఒక్కరూ ,మిల్లర్లు వడ్ల సేకరణ కేంద్రాలవారు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పౌరసరఫరాల ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన చింతపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలనుంచి వెళుతున్న లారీలను కొన్ని మిల్లులవద్ద త్వరగా దిగుమతి చేసుకోవడం లేదని ఫిర్యాదులు, ఆరోపణలు వస్తున్నాయని, ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించే మిల్లులకు షోకాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. లారీల్లో రవాణా అవుతున్న సరుకు ఎక్కడిది, ఎక్కడికి వెళుతుంది, సరైన పత్రాలు ఉన్నాయా..అన్న కోణంలో ట్రక్ షీట్‌ను తనిఖీ చేస్తున్నట్లు రఘునందన్ వివరించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతువద్ద హమాలీలు అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేంది లేదని రఘునందన్ హెచ్చరించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వివరాల రికార్డులను జాగ్రత్త పరచాలని స్పష్టం చేశారు. నసర్లపల్లిలో వెంకటసాయి రైస్‌మిల్లులో ధాన్యం నిలువలను ఆర్ఐ వెంకటేశ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఆ మిల్లుకు ధాన్యం కేటాయింపు కోసం ప్రతిపాదన పంపే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు రఘునందన్ చెప్పారు.






# ఇంటర్‌లో స్టేట్ టాప్ ర్యాంక్ సాధించిన అనుశ్రీ

కొండమల్లేపల్లి,28ఏప్రిల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని కేశ్యతండాకు చెందిన జర్పుల తుల్చనాయక్ సరోజ దంపతుల కుమార్తె జర్పుల అనుశ్రీ ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం ఫలితాల్లో బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 431 మార్కులు స్కోర్ చేసి స్టేట్ టాప్ ర్యాంకు సాధించింది. గిరిజన విద్యార్థిని అనుశ్రీ స్టేట్ టాప్ ర్యాంక్ సాధించడంతో ఆ విద్యార్థినిని కోల్‌ముంతల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి రమావత్ రాణి రాజునాయక్ అనందించారు. ఒక గిరిజన విద్యార్థిని స్టేట్ ర్యాంక్ సాధించడంతో వారి తల్లిదండ్రులు, తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదుల దుశ్చర్య హేయమైనది

...కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

...ఎన్‌హెచ్‌ఆర్‌సి




**కొండమల్లేపల్లి,28ఏప్రిల్,ప్రభాతవార్త:** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు అన్నారు. ఉగ్రమూకలు పహల్గాంలోని పర్యాటక స్థలంలో సుమారు 28మంది భారతీయ పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలంటూ సోమవారం రాత్రి కొండమల్లేపల్లి సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను అల్లకల్లోలం చేయడానికి ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్‌ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుదముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచదేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యలకు పాల్పడటం అమానవీయ చర్య అని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, జిల్లా కార్యదర్శి బండి నగేష్, జున్ను దయ ,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ ,పెద్దిశెట్టి సత్యం, ఆరిఫ్, అల్తాఫ్, శ్రీను, యాదగిరి, రామకృష్ణ, జనార్ధన్, మైనుద్దీన్, బాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులు,వర్షానికి కూలిన ఇల్లు

**చండూరు రూరల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల ఉడతలపెల్లి గ్రామంలో గాలి వర్షానికి ఇల్లు కూలిపోయింది. గ్రామానికి చెందిన వాడెపు శారదమ్మ ముత్తిలింగంకు చెందిన మట్టి మిద్దె ఇల్లు కూలిపోయింది. సుమారు 25వేల ఆస్థినష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.



# ఉపాధికి గండి-కుదింపునకు గురవుతున్న పనిదినాలు

## -కుదేలు కానున్న వ్యవసాయ కూలీలు

**భువనగిరి, ప్రభాతవార్త :**



ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారే పరిస్థితులు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. శ్రమజీవులు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సుమారుగా రెండు దశాబ్దాల కిందట అప్పటి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బృహత్తర పథకం గ్రామీణ ఉపాధి హామీ పథకం. గ్రామీణ ప్రాంతాల్లోని శ్రమజీవులకు ఉపాధి కల్పించి వలసలు నివారించాల్సిన ఈ పథకం ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూలీల పనిదినాల్లో భారీ వ్యత్యాసంతో కోత విధించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు ఉసూరుమంటున్నారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 428 గ్రామపంచాయతీల్లో 1,43వేల జాబ్‌కార్డులు ఉండగా, దాని పరిధిలో 2,63వేల కూలీలు ఉపాధి పొందుతున్నారు. ఇదిలా ఉండగా ... చేతి నిండా పని లభించడంతో పాటు వలసల నివారణకు ఉపయోగపడే ఈ బృహత్తరమైన పథకాన్ని నీరుగార్చే కార్యక్రమంలో భాగంగానే కూలీల పనిదినాలను సగానికి తగ్గిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘాలు పాలకుల పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. శ్రమజీవులతో పాలకులు చెలగాటం ఆడే దోరణికి చెక్ పెట్టాలని క్షేత్రస్థాయిలోని కూలీలు కార్యాచరణ పథకాలను రూపొందిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2021 -22 ఆర్థిక సంవత్సరంలో 34.51లక్షల పనిదినాలు కల్పిస్తే అదే 2022-23వ సంవత్సరంలో 28.06లక్షలు, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో 25.44లక్షలు, 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 27.49లక్షల పనిదినాలు కూలీలకు పనులు కల్పిస్తే అదే 2025 -26 ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల పనిదినాలు కుదించడంతో క్షేత్రస్థాయిలో అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా కడుపు నింపే ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీల పనిదినాలను సగానికి తగ్గించే ఉత్తర్వులు జారీ కావడంతో ప్రస్తుతం యాదాద్రి జిల్లాకు కేటాయించిన పనిదినాలు ఆరు మాసాల్లోనే ముగిసిపోయే పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. సాగునీటి వనరులు లేని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధి హామీ పథకం కూలీలకు చేతినిండా ఉపాధి కల్పిస్తుంది. ఇటువంటి మహోన్నతమైన పథకానికి గండి కొట్టే అవకాశాలు కనిపిస్తుండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనులను పెంచితే తప్పా గ్రామీణ ప్రాంతాల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద మౌళిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితి జిల్లాలో నెలకొంది. అలాగే నల్గొండ జిల్లాలో 2024 -25 ఆర్థిక సంవత్సరంలో రూ.139కోట్ల నిధులతో 71.20లక్షల పనిదినాలు కేటాయిస్తే ప్రస్తుతం 2025 -26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 38లక్షల పనిదినాలతోనే ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని ప్రభుత్వాల నుంచి క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు అందాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజానీకానికి చేతి నిండా పని లభించేలా ఉపాధి హామీ పథకంలో పనిదినాల సంఖ్యను పెంచుతూ వలసలను నివారించేందుకు పాలకులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# అర్చకునికి సినిమాలో నటించే అవకాశం

## చిత్రీకరణకు మండలంలోని పలు ప్రాంతాల ఎంపిక

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 28**



ఆలయంలో అర్చకునిగా వృత్తి నిర్వహణ చేస్తూ అందరి మన్ననలను పొందుతూ ధర్మాన్ని ప్రచారం చేస్తున్న అనంత స్వర్ణగిరి ఆలయ అర్చకులు ఉత్తరపల్లి మణికంఠచారికి తెలుగు సినిమాలో నటించే అవకాశం లభించింది. గతంలో కోర్టు వంటి కొన్ని సినిమాలలో అవకాశం లభించినప్పటికీ అర్చకవృత్తిని కొనసాగించడానికే మొగ్గు చూపిన ఆయన ఈ సారి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని అనుకుంటున్నట్లు భీష్మాయూట్యూబ్ ఛానెల్ అధినేత భీష్మాచారి తెలిపారు. సోమవారం హైదారాబాద్ జుబిల్స్ లో నూతన తెలుగు సినిమాకు కవి రచయిత వట్టిమర్తి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం అర్చకులు బ్రహ్మ శ్రీ అక్కెనపల్లి భీష్మాచార్యులు మాండ్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు అఖండ సినిమా కోడైరెక్టర్ గోపాల్ రెడ్డి మరియు సిని దర్శకుడు నటుడు శ్రీనివాసనాయుడు కలిసి భీష్మాచార్యులు రచించిన పాటలు సినిమాకథ వాళ్ళకు వివరించారు. ఈ సందర్భంగా సినిమా చిత్రీకరణకు నార్కట్ పల్లి మండలంలో కొన్ని ప్రాంతాలలో గోప్లాయపల్లి ,వేణుగోపాల స్వామి ఆలయం ,మాండ్ర, నెమ్మాని ,వట్టిమర్తి, పానగల్ ,దర్వేశ్ పురం వంటి పలు ప్రాంతాల్లో షూటింగ్ చేయాలని నిర్ణయించారు. ఈ షూటింగ్ లో నటుడుగా ఉత్తరపల్లి నరసింహాచార్యుల కుమారుడు నటుడుగా ఉత్తరపల్లి మణికంఠచారి నటించాలి అని నిర్ణయించారు. నటన అవకాశం లభించడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్:సిఐ రజిత రెడ్డి

## - చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి
## - సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్

**చింతలపాలెం ( ప్రభాత వార్త ) ఏప్రిల్ 28**



: శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్ అని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీస్



బృందం ముగ్గురు ఎస్సైలు, 60 మంది పోలీస్ సిబ్బందితో సీఐ రజిత రెడ్డి కార్డన్ సెర్చ్ నిర్వహించి,14 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, ధ్రువపత్రాలు లేని 44 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో శాంతి భద్రతలు కల్పించడంలో భాగంగా, సైబర్ నేరాలపై, గంజాయి, మూఢ నమ్మకాల వంటి వాటిపై పోలీస్ వారి కళా బృందం వారిచే ఆట, పాటలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడం కొరకు కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు వివరించారు. వాహన దారులు కచ్చితంగా సరైన ధ్రువ పత్రాలు, కలిగి ఉండి, రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. సెల్ ఫోన్లకు, సోషల్ మీడియాకు యువత దూరంగా ఉండి జీవితంలో మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తల్లి తండ్రులు సైతం పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో గొడవలకు తావు ఇవ్వొద్దని, దాని వలన గ్రామంలో యువత భవిష్యత్ నాశనం అవుతుందని, గ్రామంలో చదువుకునే యువత లేక అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. మండలంలో అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో కిష్టాపురం ఒకటి అని గ్రామ ప్రజలకు గుర్తు చేశారు. ప్రజలు మారాలి, గ్రామాన్ని మార్చుకొని అభివృద్ధికి పునాదులు వేసుకోవాలని సూచించారు. మహిళలను గౌరవించాలని మహిళా చట్టాలు అత్యంత కఠినంగా ఉన్నాయని



తెలిపారు.. కార్యక్రమంలో ఎస్సైలు అనిల్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, కళా జాతి బృందం ఎల్లయ్య, గోవయ్య, గురులింగం , నాగార్జున, కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండలం శేరిగూడెంలో భారతీయ జనతాపార్టీ బూత్ అధ్యక్షుడు బాలరాజ్ ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా, జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన భారతీయ హిందువుల ఆత్మశాంతి కోరుతూ బిజెపి శ్రేణులు సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమరులైనవారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, గట్టుప్పల్ మండల బిజెపి అధ్యక్షుడు రావుల ఎల్లప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగులకాని శ్రీను, మొద్దు రమేష్, పగిల శ్రీను, బండారి శ్రీశైలం, వర్కాల నరసింహ, గంజి సురేష్, ఈడెం రాజు, గ్రామ ప్రజలు స్వచ్ఛంధగా పాల్గొని నివాళులర్పించారు.

## బాల్య వివాహాల నివారణపై అవగాహన



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 28**

బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ వాటి నివారణపై నార్కట్‌పల్లి మజిద్ లో మత పెద్దలతో ఆశ్రిత సభ్యులు అవగాహన కల్పించారు. సోమవారం మజిద్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బాల్యవివాహాల నివారణపై వివరణల అనంతరం అట్టి బాల్య వివాహాలు జరగకుండా చూస్తామని మత పెద్దలు మాట్లాడారు. అనంతరం బాల్య వివాహ విముక్త భారత్ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. కార్యక్రమంలో ఆశ్రిత కోఆర్డినేటర్ శోభారాణి, రమేష్ , మత పెద్దలు హాఫీజ్, మతీన్, యాసిన్ ఖాన్, షబ్బర్ హుస్సేన్, నజీర్, యునుఫ్, సర్వర్ అలీ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## కమలమ్మ జ్ఞాపకార్థం 100 మందికి అన్నదానం



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 28**

నార్కట్ పల్లి మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం కార్యక్రమంలో భాగంగా 242 వ రోజు బొాటెట్టి కమలమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు బొాటెట్టి అశోక్ కుమార్ ,శ్రవణ్ శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, కలిసి భిక్షాటన చేసేవారికి, నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేశారు. తమ తల్లి జ్ఞాపకార్థంగా ఇంత మందికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అని కుమారులు తెలిపారు. ఇతరులు కూడా వారి ముఖ్యమైన రోజులను ఇక్కడ మనం స్వచ్ఛంధ సంస్థ నిరుపేదలకు నిస్సహాయులకు నిల్వ నిడాలంటిది కాబట్టి ఇక్కడికి వచ్చే ప్రజల ఆకలిని తీరిస్తే మనకి మహా పుణ్యం అని తెలియజేశారు. సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు మాట్లాడుతూ దాతలు సహాయం చేస్తే పలుచోట్ల ఉన్న నిరుపేదలకు సహాయం చేస్తా అని తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు**

*వేములపల్లి, ఏప్రిల్ 28(ప్రభాతవార్త:*





మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని యువతకు సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి స్నేహాన్ని అలవర్చుకోవాలన్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు మర్రి యేసురత్నం చిత్రపటానికి పూలమాలవేసి కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం ఎస్ఐని క్రీడాకారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, మరి ఏలియాస్, మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తరి సైదులు, గ్రామ పెద్దలు కందుల పెద్ద నాగిరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, మర్రి రాజా రత్నం, జిన్నా వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శీలం సైదులు, మర్రి ఆనందం, చంద్రయ్య, వెంకట్ రెడ్డి, అశోక్, కత్తుల సైదులు, శివారెడ్డి, పీఈటీలు దేవేందర్ రెడ్డి, జనార్ధన్, ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ లీకేజీ వల్లనే అగ్నిప్రమాదం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 28. ప్రభాతవార్త*

ఆయిల్ లీకేజీ వల్లనే వై టీ పీ ఎస్ యూనిట్ 1 లో అగ్ని ప్రమాదం జరిగినట్లు యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్, ప్రాజెక్టు డైరెక్టర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. ట్రయల్ రన్ ప్రమాద ఘటన పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీ ఎస్ జెన్ కొ సీఎండీ సందీప్ కుమార్ సుల్తానియా, బీ హెచ్ ఈ ఎల్ సీఎం డీ సదాశివ మూర్తిలు వై టీ పి ఎస్ ఇంజినీర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసినట్లు పేర్కొన్నారు. ఘటన లో కొన్ని కేబుళ్ళు వాల్వ్ లు దెబ్బతిన్నట్లు గుర్తించి తక్షణ మరమ్మతులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పది రోజుల్లో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి యూనిట్ ఉత్పత్తి అందుబాటులోకి తేనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. సోమవారం మండలంలోని గట్టుసింగారంలో రైతు మద్ది ధనంజయ్ కు చెందిన గేదె మేత మేస్తూ నీటి కొరకు మూసీ వాగులోకి వెళ్లింది. వాగులో బోరు మోటార్ విద్యుత్ సరఫరా కోసం వేసుకున్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.70వేల విలువైన గేదె మృతి చెందిందని, తనకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు.

# కుక్కల బెడదను అరికట్టాలని కాలనీవాసుల వినతి

*మిర్యాలగూడ. ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



కుక్కల బెడదను నివారించాలని పట్టణంలోని సీతారాంపురం కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని 28, 43 వార్డుల పరిధిలోని సీతారాంపురంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, నిత్యం జనాలు తిరుగుతున్న సమయంలో కుక్కలు సంచరిస్తూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయని కాలనీ వాసులు ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళలో ఆయా ప్రధాన కూడలలో కుక్కలు ఉండడం వల్ల అటుగా వచ్చి వెళ్లే వారి మహిళలు, చిన్నారులు, వృద్ధులపై ఎగబడి కాటు వేసి గాయపర్చుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం స్కూళ్లకు సెలవులు ఉండటం వల్ల చిన్న పిల్లలు కాలనీలో ఆడుకునే సమయంలో కుక్కలు దాడులు చేసి పిల్లలను గాయపరుస్తున్నాయని పేర్కొన్నారు. వీధి కుక్కల వలన కాలనీ ప్రజలు బయటికి వచ్చేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వెంటనే నిర్మూలించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసుల నాయకులు మాక్దుం పాషా, ఖాదర్, ఆయూబ్, కాలనీ వాసులు మార్కస్ పాషా, షకీల్, షఫీ, యూనిస్, మొయిజ్, సాదిక్, నయీమ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు...ఆరోగ్యం ముద్దు..

**ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం మత్తు పదార్థాలకు**

**యువత దూరంగా ఉండాలి కూసుమంచి సంతలో అవగాహన**

*కూసుమంచి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)*




: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలంటూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందరికీ వినూత్న రూపంలో అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలకు సెలవు రోజున జన సమూహం ఉండే ప్రాంతాలకు వెళ్లి మత్తుతో కలిగే నష్టాలను వివరిస్తూ అందరిలో ఆలోచనను రేకెత్తిస్తున్నారు. మద్దిరాల మండలం, గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచకొండ ప్రభాకర్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. డ్రగ్స్ నిర్మూలనకు తన వంతు బాధ్యతగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని వారాంతపు సంతలో ప్రజలకు మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలు తాగువద్దని, ఆరోగ్యానికి హానికరం అంటూ వివరించారు. మద్యం వద్దు.. ఆరోగ్యం ముద్దు..అంటూ కరపత్రాలు పంచి పెడుతూ అవగాహన కల్పించారు. మత్తుకు బానిసై యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని, అలవాట్లు అదుపులో ఉంటేనే జీవితం అదుపులో ఉంటుందని పేర్కొన్నారు. తన స్నేహితుడు మద్యానికి బానిసై అనారోగ్యంతో మరణించాడని దీంతో మనస్థాపానికి గురై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఇలాంటి దుస్థితి ఇంకెవరికి రావద్దని సదుద్దేశంతో ప్రతిరోజు విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్తు బారిన పడి, సమాజంలో యువత డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిసలుగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతూ తమ తల్లి తండ్రులను బాధపెడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన చేస్తున్న ప్రచారం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణిలో 80 దరఖాస్తులు

**అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యల పై, హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొ న్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 32, హౌజింగ్ 10, మున్సిపాలిటీ 6, డి ఆర్ డి ఏ 4, డి డబ్ల్యు ఓ 3 ఇతర శాఖలకు సంబందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చాయి. త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి ఎం హెచ్ ఓ కోటాచలం, డీ బ్ల్యూఓ నరసింహారావు, ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత, ఎల్డియం బాపూజీ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సీపీఓ కిషన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంగబత్తుల ఆశయ సాధనకు కృషి చేయాలి

*కూసుమంచి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :*

సంగబత్తుల వెంకటరెడ్డి తన బాల్యదశ నుండే కమ్యూనిస్టు ఆశయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడిన మహోన్నతమైన నేత అని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ అన్నారు. వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం కూసుమంచి మండలం , గైగొళ్ళపల్లి గ్రామంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యర్థులు ఆయనను రాజకీయంగా ఎదుర్కొన లేక, భౌతిక దాడులు జరిపినా.. ఆస్తులు ధ్వంసంచేసినా, అక్రమ కేసులు బనాయించినా, జైలు జీవితం అనుభవించినా, ఎన్ని నిర్భంధాలు ఎదురైనా అనేక సంఘటనలు ఎదుర్కొని మొక్కవోని మానసిక ధైర్యంతో ఎదుర్కొని, తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలో జీవించిన ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, పేద గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్ల లింగయ్య, మండల సమితి సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాండు రంగచారి, జిల్ల శంకర్, జిల్ల గురవయ్య, లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గైగొళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు శంకర్, ధరావత్ మల్సూర్, ఏఐకేఎస్ మండల కార్యదర్శి భూక్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం : జిల్లా కలెక్టర్

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 28, ప్రభాత వార్త :

ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని అందుకే రైతుల సందే హాలను నివృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమలు పరిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో ని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ తెజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా వాటి నియ మాలను తెలిపిందని ఈ విధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కార మార్గం చూపేలా భూభారతి చట్టం రూపొందించబడిం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను రైతుల భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతిచట్టంపై రైతులకు ఉన్న అనేక సందేహాలను నివృత్తి చేయడా నికే ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భుములకు సంబంధించి న ప్రతి సమస్యను ప్రతి ఒక్కరూ భూభారతి చట్టం ద్వారా పరిష్క రించుకోవచ్చని పేర్కొన్నారు ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దుల తో



కూడిన మ్యాప్ పొందుపరిచనున్న ట్లు తెలిపారు. అలాగే భూభారతిలో మార్పు చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వా తే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

గతంలో జరిగిన కమిటే షన్ల పై అప్పీల్ చేసుకునేందుకు ధరణి లో అవకాశం లేదని కానీ భూ భారతి లో ముటేషన్ల పై అభ్యంత రాలు ఉంటే రెండు అంచెలుగా అప్పీల్ చేసుకునేం దుకు అవకాశం కల్పించిం దని అన్నా రు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సు లు నిర్వ హించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్య లు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూభారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుం టారని తెలిపారు. భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నా రు. ముందుగా ఆర్డిఓ శ్రీనివాసులు భూభారతిలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. అనంతరం తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపే నివృత్తి చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ్ రాధిక అరుణ్ కుమార్, డి సి సి బి డైరెక్టర్ దొంగరి. వెంకటేశ్వర్లు, డిఎఒ రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ రవి, ఇన్చార్జి తాసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో లావణ్య, పిఏ సి ఎ స్ చైర్మన్లు అన్నెం శౌరి రెడ్డి, జి నాగేందర్, గోపాలరావు ప్రజా ప్రతిని ధులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ళు, వాటర్ బాటిల్స్ పంపిణి

నేరేడుచర్ల ఏప్రిల్ 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో స్థానికపోలీస్ స్టేషన్ సిబ్బందికి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో చలువ కళ్ళజోళ్లను, స్థానిక శ్రీ సాయి స్టీల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని ఐత శంభు లింగం సహకారంతో వాటర్ బాటిల్స్ ను అందజేశారు, ఎస్ ఐ రవీందర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రతతో, దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని వీటి నుండి కొంత మేరకు ఉపశమనం పొందడానికి కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, ఐఇసి అధికారులు పవిత్రం శ్రీనివాస్, రేణిగుంట్ల శ్రీనివాస్, ఇంటర్నేషనల్



ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల విద్యాసాగర్, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా సాంప్రదాయాల ఇంచార్జ విరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, రీజియన్ చైర్మన్ వెచ్చ సతీష్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐత కృష్ణ సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి, మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, పారేపల్లి అశోక్, పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, వీరాంజనేయులు, మండవ వెంకన్న, జ్యోతి, స్పందన తదితరులు పాల్గొన్నారు

# పెహల్గాం ఉగ్ర దాడి మృతులకు కాంగ్రెస్ నివాళి

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 28, ప్రభాత వార్త :

జమ్ము కాశ్మీర్ ప్రాంతంలోని పెహల్గంలో పర్యాటకులపై ఉగ్రవా దులు దాడి చేసిన ఘటనలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆ పార్టీ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి వారికి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలు అమానుషమన్నారు, దేశంలో మరణ హోమం సృష్టిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని కోరారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని భవిష్యత్తులో ఈలాంటి చర్యలు జరగకుండా



కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, నాయకులు ఏం.డి అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య, మన్సూర్ అలీ, ఐల వెంకన్న గౌడ్, కోలపూడి యోహా న్, గల్లా వెంకటేశ్వర్లు, గొట్టే వెంకట రామయ్య, అబ్దుల్ మజీద్, ముషం సత్యనారాయణ, బచ్చు రామారావు, తేజావట్ సైదులు నాయక్, మేళ్లచెరు వు ముక్కంటి, బెల్లంకొండ గురవయ్య, పాశం కోటమ్మ, తేజావత్ రాజు నాయక్, వీర్లపాటి భాస్కర్, చిన్నం శ్రీనివాసరావు, ఇట్టి మల్ల బెంజిమెన్, పాలడుగు రాజు, కోడి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు




## మే 10 వరకు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

నేరేడుచర్ల ఏప్రిల్ 28 ప్రభాతవార్త

రైతు బీమా పరిశీలనప్రక్రియ నిర్వహిస్తున్నందున రైతులందరూ కూడా మరల మే10వ తేదీ వరకు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతు బీమా దరఖాస్తులు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి జావేద్ సోమవారం తెలిపారు, రైతు బీమా దరఖాస్తుకు పట్టాపాస్ బుక్ జిరాక్స్ , పట్టాదారు ఆధార్ కార్డు జిరాక్స్ , నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను ఇవ్వాలన్నారు, ఈరైతు బీమా పరిశీలన ప్రక్రియ కేవలం ఇదివరకు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమేనని అన్నారు, 1859 సంవత్సరములవయసు ఉండికొత్తగా పట్టా బుక్కు వచ్చిన రైతులు ఇదివరకు నమోదు చేసుకొని రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని. విరంతా కూడా జులై రెండో వారంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలిని తెలిపారు

## సత్ ప్రవర్తనతో మెలగాలి : సిఐ

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 28, ప్రభాత వార్త :



గతంలో వివిధ రాజకీయ పార్టీల గొడవల కేసుల్లో అరెస్ట్ అయిన పాత నేరస్తులు బైండోవర్ అయిన వ్యక్తులు సత్ప్రవర్తన తో మెలగాలని సిఐ జి చరమందరాజు అన్నారు. సోమవారం సిఐ కార్యాలయ పరిధిలో ఉన్న అన్ని మండలాల గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘర్షణలు పడి కేసుల్లో ఉన్న పాత నేరస్తులు రౌడీ షీటర్ లను సీఐ కార్యాలయంకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు గ్రామాల్లో సత్ప్రవర్తనతో మెలుగుతూ ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా అందరితో స్నేహపూర్వక సామాజిక జీవనం గడపాలని, ఎన్నికలలో ఘర్షణలకు వెళ్లకుండా ఉండాలని శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై జి.ముత్త య్య, పాలకవీడు ఎస్సై లక్ష్మీనారాయణ పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు




## వాసవి, వాసవి వనితా క్లబ్‌ల చలివేంద్రం ఏర్పాటు

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో వాసవి, వాసవి వనితాక్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోదాడ ఆర్టీసి డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా వాసవి, వాసవి వనితాక్లబ్ నిరా ్వహకులు మాట్లాడుతూ కొత్త బస్టాండ్‌కు 150నుంచి 200 బస్సులు వస్తు పోతు ఉంటాయని, ఇక ్కడ ప్రయాణీకులకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండ్‌కు వస్తున్న ప్రయాణీకులకు త్రాగేందుకు మ ంచినీరు అందుబాటులో లేకపోవడం చూసి స్పందించి ఈ వేసవిలో చలివేం ద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే పాత బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కంట్రోలర్ సుధాకర్‌రెడ్డి, వాసవిక్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యద ర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పాల వెంకటేశ్వర్లు, వాసవి వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి, జడ్‌సి ఉప్పల రాంనరేష్, దోర్నాల దయా కర్, బూరుగు శ్రీనివాస్, పెండ్యాల నాని, మాశెట్టి చిరంజీవి, స్వామి గోపి, గుడిపాటి ప్రవీణ్, రాజేశ్వరి,

# భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం: కలెక్టర్ హనుమంతరావు

మోటకొండూర్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా రైతులకు పరిష్కారం లభిస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీఓకృష్ణా రెడ్డి ల తో కలిసి రైతుకు ఈ కొత్త చట్టంలోని సెక్షన్‌లపై అవగాహన పెంచుకోవా లని సూచించారు. పాత చట్టంలోని లోటు పాట్లు, కొత్త చట్టంలోని వెసలు బాట్ల గురించి వివరించారు. చట్టంలో 23 సెక్షన్లు 19 రూల్స్ మొత్తం 42 అంశాలను పొందుపరిచినట్లు వాటి ద్వారా భూముల పూర్తి సమస్యలు తాసిల్దార్ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని తెలిపారు. ఏదైనా ఒకటి రెండు సమస్యలు ఉంటే ఆర్డిఓ కలెక్టర్ తో పరిష్కారం అవుతుందని తెలిపారు గతంలో ధరణి పోర్టల్ ద్వారా భూములకు సంబంధించిన చాలా



సమస్యలు పెండింగ్లో ఉండేవని వాటి పరిష్కారానికి తహసిల్దార్ ఆర్డీవో, కలెక్టర్ ద్వారా కాకుండా సి సి ఎల్ ఏ హైదరాబాద్ ద్వారా కూడా పరిష్కారం కాని సమస్యలు చాలా ఉన్నాయని, అలాంటి పెండింగ్ సమస్యలన్నింటికీ ప్రస్తుత భూభారతి చట్టంలో పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల నేతృత్వంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం ఏర్పాటు చేసినట్లు తెలిపారు పైలెట్ ప్రాజెక్టుగా తెలంగాణలో నాలుగు దిక్కులలో నాలుగు మండలాలను ఎంపిక చేసుకొని అక్కడ భూభారతి చట్టంలో ఎలా పరిష్కారం అవుతున్నాయో పరిశీలించి తదుపరి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో 6 వేల మంది సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందని, గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తు తున్నాయని త్వరలో వీఆర్వోలను నియమించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో భూభారతి చట్టం ఇండ్లకు కూడా వర్తించబోతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూములకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, తహసిల్దార్ నాగ దివ్య, ఎంపీడీవో ఇందిరా, ఏవో రమాదేవి డిప్యూటీ తహసిల్దార్ జయలక్ష్మి ,ఆర్ ఐ లు ఆసిఫ్, రామారావు డైరెక్టర్ తండ రంగయ్య ,ఆత్మకూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మని సుబ్రమాణ్యం ,వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ రైతులు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కల్పించాలి:ఆర్ డి ఓ



మోటకొండూర్ ఏప్రిల్ 28 ప్రభాత వార్త

వ్తరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతులు కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ డి ఓ కృష్ణారెడ్డి అన్నారు ఆయన సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ను వంగపల్లి పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కనీస వసతులు మంచినీరు, విద్యుత్, లైట్స్ ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అమాలీల సమస్య లేకుండా చూడాలని, రోజుకు కనీసం 3 లారీలు ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ దివ్య, ఆర్ ఐ లు ఆసిఫ్, రామారావు తదితరులు పాల్గొన్నారు

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి ,ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ధ్యాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకన్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## సంఘమిత్ర సమితి సేవలు అనన్య సామాన్యం



ఆలేరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త

స్తంఘమిత్ర సేవా సమితి చేపడుతున్న కార్యక్రమాలు అనన్య సామాన్యమని సంఘమిత్ర సేవా సమితి చైర్మన్ బొట్ల సంపత్ అన్నారు. సోమవారం ఆలేరు మండలం పటేల్ గూడెంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ, పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక కోచింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నవోదయ బుక్స్ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, వేసవి సెలవుల్లో విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు డ్రాయింగ్ బుక్స్, రీడింగ్ బుక్స్ కూడా పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఉచిత ట్యూషన్ తరగతులను భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంఘమిత్ర సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర ఆర్గనైజర్ కంతుల శంకర్, కుళ్ళ సిద్దులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ఆలేరు, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో, హమాలీ కార్మికుల రక్షణను దృష్టిలో ఉంచుకొని పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఎండ తీవ్రత కారణంగా పనిచేస్తున్న కార్మికులకు ఉపశమనం కలిగించేందుకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి సీ ఓ మురళి రమణ, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ రెడ్డి, సీ ఈ ఓ వెంకట్ రెడ్డి, ఇంచార్జి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం: తిరుమలేష్

రాజపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



రాజపేట మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేయనుందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం రాజపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వరంగల్ లో జరిగిన 25వ, బిఆర్ఎస్ పార్టీ వార్షికోత్స వ సభకు రాజపేట మండలం నుండి అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలివచ్చారని రాజపేట మండల తరఫున కార్యక్రమ విజయవంతంలో భాగస్వామ్యం అయినందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను నీటితో నింపితే టిఆర్ఎస్ పక్షాన బీర్ల ఐలయ్యకు సన్మానం చేస్తామని మరొకసారి గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని తమకు సమస్యలను ప్రజలు పరిష్కారం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, రాజు తదితరులున్నారు. కార్యక్రమ విజయవంతం కోసం కృషి చేసిన రాజపేట మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ ప్రతినిధులకు, పెద్దలకు, పార్టీ ముఖ్య నాయకులకు, సట్టు తిరుమలేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పాముకుంట వాసి మృతి

రాజాపేట, ఏప్రిల్ 28 ప్రభాతవా ర్త

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన బోడపట్ల వెంకటేశం(55) చేర్యాల మండలం నేరేడుపల్లె గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందాడని గ్రామస్తులు చెప్పారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడను కల్పించాలి



రాజపేట, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం తాగునీరు వసతి, సేద తీరేందుకు నీడను ఏర్పాటు చేయాలని తాసిల్దార్ ఇంద్రకర్ అనిత ఆదేశించారు. సోమవారం రాజపేట మండలంలోని రేణిగుంట, నర్సాపురం, రాజాపేట గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. రైతులు విక్రయించిన ధాన్యం బస్తాలను దిగుమతి చేసుకునే రైస్ మిల్ ను సందర్శించి యాజమాన్యంతో మాట్లాడారు. తగు సూచనలు ఇచ్చారు. తహసిల్దార్ వెంట జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులున్నారు.

## జిల్లా విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వయోజనవిద్య, మరియు ఓపెన్ స్కూల్ అధికారుల తో సమన్వయ సమావేశం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 28 :

జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "పాఠశాలలో విద్యార్థుల నమోదు, దివ్యాంగ విద్యార్థులకు భవితకేంద్రం సేవలు,వయోజనవిద్య, సార్వత్రికపాఠశాలలో విద్యార్థు లసంఖ్య పెంచటంలో మహిళ సంఘాలపాత్ర" మీద సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని .అంగన్వాడీ కేంద్రాల నుండి బడి వయసు పిల్లలను ఒకటవ తరగతిలో ప్రవేశం చేయించాలని సూచించారు. గ్రామ విద్యా నమోదు పుస్తకంను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏక రూప దుస్తుల గురించి తల్లిదండ్రుల కు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రం లో చేర్పాలని, కనీస వ్యక్తిగత సామర్థం పెరుగునట్టు చూడాలని ,వారికి ఇంటి వద్ద విద్య అందే విధంగా, ఫిజియోథెరపి సేవలు అందేలా చూడాలని అన్నారు. నిరక్షరాస్యత కలిగిన వయోజనులని గురించి వారిని సామాజిక చైతన్య కేంద్రం వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్వచ్ఛంద బోధకుల ద్వారా వయోజనులకు చదువు చెప్పించాలని కోరారు. నవ భారత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా 2035 నాటికి వయోజనులందరిని విద్యావంతులు గా తీర్చి దిద్దాలని కోరారు. చదువు మధ్యలో మానేసిన వారిని సార్వత్రిక పాఠశాలలో నమోదు చేసి 10 వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వయోజనవిద్య ప్రాజెక్టు అధికారి రమేష్ రెడ్డి జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి, డి ఆర్ డి ఏ డీపీఎం దాసు, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సదానందం, మరియు మండల విద్యాధికారులు, డి ఆర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ లు మహిళా సమాఖ్య సభ్యులు, ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.

### బిఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్.

శాయంపేట, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ అన్నారు.సోమవారం స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర కు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ఇండ్లు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు సుమన్ మీడియాతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం చేసే కుట్రలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని వెల్లడించారు.ఇల్లు లేక సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ఎదురుచూస్తున్న నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణంలో అధికారులు నిజమైన అభ్యర్థులను గుర్తించి వారి సొంతింటి కల నెరవేర్చే విధంగా చూడాలని కోరారు.లేనియెడల పేద ప్రజలను, సబ్బండ వర్గాలను,దళిత బహుజన వివిధ ప్రజా సంఘాలను, ఏకం చేసుకొని ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



## వేదాంతు కాలేజా..? కోచింగ్ సెంటరా..?

### ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

ఏప్రిల్ 28, ప్రభాత వార్త హనుమకొండ టౌన్ :

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్ అడ్మిషన్లు తీసుకుంటున్న"వేదాంతు" జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 28 42 025 సోమవారం రోజున హన్మకొండ జిల్లా ఇంటర్ మీడియాట్ అధికారి గోపాల్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రీ లు మాట్లాడుతూ...హనుమకొండ నగరం నడి బోడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో ప్రచారం చేస్తూ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తూ వేదాంతుకు ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ అనుమతులు వచ్చే అవకాశం లేకున్నా విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న వేదాంతు జూనియర్ కాలేజ్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి విద్యాశాఖను ప్రశ్నించారు.వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో తప్పుడు ప్రచారంతో జూనియర్ కాలేజీ అడ్మిషన్లు తీసుకుంటున్న వేదాంతు యజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని, నగరంలో అనుమతులు లేకుండా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను జూనియర్ ఇంటర్లో చేర్చుకుంటు పిఆర్వోలను పెట్టి అనుమతులు ఉన్నాయని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్ చేస్తూ నైపుణ్యం కలిగిన విద్యార్థులకు 90 శాతం వరకు ఫీజులో రాయితీ ఉంటుందని తప్పుడు ప్రచారం చేస్తూ బయటకు మాత్రం మాది జూనియర్ కాలేజ్ కాదు, కోచింగ్ సెంటర్ అంటూ విద్యార్థి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. వేదాంతు జూనియర్ కాలేజ్ కానప్పుడు పదో తరగతి పూర్తయిన విద్యార్థులను ఎందుకు చేర్చుకుంటున్నారని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ప్రశ్నిస్తున్నారు. వేదాంతు జేఈఈ నీట్ కోచింగ్ పేరుతో ఇప్పటికే వరంగల్ జిల్లా వ్యాప్తంగా 50 కి పైగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తీసుకున్నట్టు ప్రచారం జరుగుతుంది. పిఆర్వోలకు టార్గెట్ ఇస్తూ ప్రతి అడ్మిషన్ పై పర్సంటేజ్ లు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా రంగంలోకి వేదాంతు జూనియర్ కాలేజ్ తన పిఆర్వోలను రంగంలోకి దింపింది, కాలేజీ యజమాన్యం మాత్రం మాది అంత కోచింగ్ సెంటర్ అంటూ నీతి ముచ్చట్లు చెప్తున్నారు. కోచింగ్ సెంటర్ అయితే ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఎందుకు తీసుకుంటున్నారో సమాధానం చెప్పాలి. గతంలో కూడా రాజస్థాన్ కోటా పేరుతో అడ్మిషన్లు తీసుకొని మాది కోచింగ్ సెంటర్ అని నీతి ముచ్చట్లు చెప్పిన ఒక కాలేజీ తీర ఎగ్జామ్స్ టైం కి అమ్మాయిలను ఒక కాలేజీ నుంచి అబ్బాయిల ను మరొక కాలేజీ నుంచి ఎగ్జామ్స్ రాయించిన పరిస్థితి హనుమకొండ నగరంలో కనిపిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ కాంప్లెక్స్ లలో నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తుంటే, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన విద్యా అధికారులు, ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రవేట్ కాలేజీలకు వత్తాసు పలుకుతున్నారని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వేదాంతు జూనియర్ కాలేజీ జేఈఈ నీట్ లెర్నింగ్ కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులను కోచింగ్ సెంటర్ పేరుతో మోసం చేస్తున్న వేదాంతు యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి కాలేజ్ నీ సీజ్ చేయాలని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలబోయిన రాజు, శ్రీనాథ్ పాల్గొన్నారు.



## కొత్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏప్రిల్ 28, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :



వరంగల్ జిల్లా, రాయపర్తి మండల్, కొత్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో 1990 1991 పదవ తరగతి విద్యార్థులు బృందం 27 04 2025 ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన ఆనాటి అధ్యాపకులను శాలువాలు, బొకేలు, మెమెంటోళ్ళతో ఘనంగా సన్మానించారు. 1990 1991 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ మొత్తం 44 మంది ఉండగా 37 మంది విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళానికి హాజరయ్యారు. వివిధ ప్రాంతాలు, వివిధ రాష్ట్రాల్లో వివిధ హోదాల్లో సెటిల్ అయిన 1990 1991 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి వచ్చి బాల్యంలోని స్కూలు లో చదువుకునే సందర్భాన్ని, ఆనాటి జ్ఞాపకాలను నెరవేసుకుంటూ అమిత ఆనందోత్సాహంతో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కొంతమంది విద్యార్థులు వయసుతో సంబంధం లేకుండా ఆటలు పాటలతో అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థి నేడు వరంగల్ ఆర్టీసీ ఎకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న లునావత్ రవీందర్ ఆత్మీయ సమ్మేళనం లో స్నేహితులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ స్కూల్లో చదవడం నా అభివృద్ధికి తొలి మెట్టు అయితే, నాకు చదువు చెప్పిన గురువుల వలననే నేను ఈ హోదాలో ఉన్నానని నాకు చదువు చెప్పిన గురువులను ఎన్నటికీ మర్చిపోలేనని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు1) గోపాల చారి తెలుగు పండిట్, 2) సోమయ్య ఇంగ్లీష్ మాస్టర్, 3) దేవేందర్రావు మ్యాథ్స్ మాస్టర్, 4) రామ్ బ్రహ్మం హిందీ మాస్టర్, 5) సారయ్య మ్యాథ్స్ మాస్టర్ , 6) సమ్మయ్య క్రాఫ్ట్ టీచర్, 7) వెంకటేశ్వర్లు పి ఈ టి మాస్టర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆర్టీసీ అకౌంట్స్ ఆఫీసర్ లూనావత్ రవీందర్ తో పాటు దేవ్ సింగ్, మురళీమోహన్, నాను లతోపాటు ఇతర విద్యార్థులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

ఐనవోలు,ప్రభాతవా



బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేసిన ఐనవోలు మండల నాయకు లకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి చంద్రరావు,కన్వీనర్ తంపుల మోహన్ కృత జ్ఞతలు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ రాజతో త్సవ సభకు జన సమీకరణ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తలు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, గడ్డం రఘువంశి గౌడ్, కాటబోయిన అశోక్, చందు తదితరులున్నారు.




## కాంటాలను వేగవంతంగా చేయాలి

### ఆర్డిఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులు సహకరించాలని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం రాసులను పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. ట్యాబ్ నమోదు తదితర అంశాలను, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను వేగవంగా కాంటాలు అయ్యేలా చర్యలు తీసుకుంటూ కొనుగోలు చేసిన బస్తాలను సైతం కేటాయించిన మిల్లులకు వెంటనే ఎగుమతి చేయ్యేలా నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆర్డిఓ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లాడు. ఒక్క రైస్



మిల్లుకు 7 నుంచి 8 కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో మిల్లుల వద్ద లారీల దిగుమతి ఆలస్యమౌతుందన్నారు. మిల్లుల వద్ద సైతం హమాలీల సంఖ్యను పెంచుకునేలా తగు చర్యలు తీసుకోవాలని, పెద్ద కొనుగోలు కేంద్రాలకు నిత్యం 3 లారీలు, చిన్న వాటికి 2 చొప్పున లారీలను పంపించేలా కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చౌటుప్పల్ మార్కెట్ యార్డులో సిసి కల్లాలు ఉండటం వల్ల చినుకు పడితే ధాన్యం పూర్తిగా తడిసిపోతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి వై.రమేష్, రైతులు తదితరులున్నారు.

## దివీస్‌లో ముగిసిన అంతర్జాతీయ భద్రతా మాసోత్సవ వేడుకలు




చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

అంతర్జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమలో సోమవారం మాసోత్సవ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాల్‌రావు, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నల్లగొండ ఎస్.జంగయ్యలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, సంపూర్ణ పరిజ్ఞానంతో నడవాలన్నారు. పర్యావరణం, ఆరోగ్యం, భద్రత కోసం బాల్యం నుంచి అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా దివీస్ పరిశ్రమలో తీసుకుంటున్న భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలను ఎస్.రామకృష్ణ, జి.బాలకిషోర్‌లు వివరించారు. ఈ సందర్భంగా దివీస్ ఉద్యోగులచే భద్రతా సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు హేమంత్‌కుమార్, పి.శ్రీనివాసరావు, జిఎం పెండ్యాల సుధాకర్‌రావు, ఎస్.సాంబశివరావు, ఉదయ్, రంగారావు, ప్రసాద్, సిబ్బంది తదితరులున్నారు.

## ఉగ్రవాదుల దాడిలో అమరులైన టూరిస్టులకు ఘన నివాళి

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం విహార యాత్రలో భారతీయ హిందూ పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అతి కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. తీవ్రవాదుల దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రాత్రి వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించి జాతీయ రహదారిపై కొవ్వొత్తులను చేతబూని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,



మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, ఎండి.బాబా షరీఫ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, బొంగు జంగయ్యగౌడ్, పాక చిరంజీవి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, అర్థం వెంకట్‌రెడ్డి, ఎండి.హన్నుబాయి, శ్రీకాంత్‌గౌడ్, గౌస్‌ఖాన్, గంగరాములు, ఊడుగు రమేష్, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్యగౌడ్, చాంద్‌పాషా, సందగళ్ల సతీష్‌గౌడ్, చెవ్వగోని వెంకటేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి రైతుల భూ సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



పేద రైతుల భూములు పోవద్దు.. పేదలు భూ సమస్యలతో నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగొద్దన్న లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టంపై రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హన్మంతారావు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ శేఖర్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ధరణిలో మ్యుటేషన్ చేయడానికి సవాలక్ష సమస్యలు ఉన్నాయన్నారు. రాచకొండ ప్రాంతంలో ఎన్నో రకాల భూ సమస్యలు ఉన్నాయని, ఈ ప్రాంత రైతులు పోలీసులు, అటవీ శాఖ అధికారులతో వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. గత బిఆర్ఎస్ సర్కార్ భూ సమస్యలను పట్టించుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతోనే ధరణిలో పరిష్కారం కాని భూ సమస్యలు నేడు భూ భారతితో పరిష్కారం అయ్యేలా నూతన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇక నుంచి భూ సమస్యలు లేని మండలాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాచకొండ భూములపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా సంబంధిత రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.. తెలంగాణ సాధించుకున్న తర్వాత జిల్లాల విభజన శాస్త్రీయ పద్ధతిలో జరుగలేదన్నారు. ఈ సందర్భంగా భూ భారతిలో పొందుపర్చిన 23 సెక్షన్లు, 16 రూల్స్‌ను రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. రూపాయి లేకుండా భూ సమస్యలపై నేరుగా రెవిన్యూ అధికారులే తమ ఇండ్ల వద్దకు వచ్చి భూ సమస్యలను పరిష్కరించే దిశగా దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మమత, సీనియర్ అసిస్టెంట్ జానయ్య, తాజా మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వాంకుడోతు బుజ్జి, మాజీ ఎంపిటిసి గాలయ్య, కాంగ్రెస్ నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్, మన్నె నర్సిరెడ్డి, నోముల మాధవరెడ్డి, నర్సింహా, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలను మెరుగపర్చుకోవాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



యువత స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి పొందాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో మాదగోని శేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షాపును ఆయన సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమానిని అభినందించారు. చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప రాజుగౌడ్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, బొంగు జంగయ్యగౌడ్, పాక చిరంజీవి, వీరమల్ల సత్తయ్యగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, గౌస్‌ఖాన్, గంగరాములు, చెవ్వగోని వెంకటేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో వాసవి, వాసవి వనితాక్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కోదాడ ఆర్టీసి డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవి, వాసవి వనితాక్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ కొత్త బస్టాండ్‌కు 150నుంచి 200 బస్సులు వస్తు పోతు ఉంటాయని, ఇక్కడ ప్రయాణీకులకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండ్‌కు వస్తున్న ప్రయాణీకులకు త్రాగేందుకు మంచినీరు అందుబాటులో లేకపోవడం చూసి స్పందించి ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే పాత బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆర్టీసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కంట్రోలర్ సుధాకర్‌రెడ్డి, వాసవిక్లబ్ అధ్యక్షులు కరలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పాల వెంకటేశ్వర్లు, వాసవి వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీరాణి, జడిసి ఉప్పల రాంనరేష్, దోర్నాల దయా కర్, బూరుగు శ్రీనివాస్, పెండ్యాల నాని, మాశెట్టి చిరంజీవి, స్వామి గోపి, గుడిపాటి ప్రవీణ్, రాజేశ్వరి, ప్రయాణీకులు పాల్గొన్నారు.




## మేళ్లచెరువుకు 30న జిల్లా కలెక్టర్ రాక

### - తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఈనెల 30వ తేదీన బుధవారం ఉదయం 9గం.లకు శ్రీకస్తూరి వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మేళ్లచెరువుకు వస్తున్నారని సోమవారం తహసిల్దార్ పోలేని జ్యోతి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు, రైతు సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల పెద్దలు పాల్గొని భూభారతి చట్టంవలన రైతులకు జరిగే మేలు ఉపయోగాలను తెలుసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



: భువనగిరి మున్సిపల్ పరిధిలోని హుస్నాబాద్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా సహకార అధికారి మురళీ రమణ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. రైతులు, హమాలీలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలియజేసి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం రైతులకు, హమాలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సంఘం అధ్యక్షులు నోముల పరమేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లో హద్దులు ఏర్పాటు

*నాగారం ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పేరబోయిన గూడెం రెవెన్యూ శివారులో బిక్కేరు వాగులు లో మన ఇసుక మన వాహనం పాలసీ లో హద్దులు దాటి ఇసుకను తోడుతున్నారని శనివారం పర్మిషన్ ఒకచోట ఎత్తేది మరోచోట అనే కథనం వార్తాపత్రికల్లో రావడంతో సోమవారం స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్య డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రకాష్ ఆధ్వర్యంలో భిక్కేరు వాగులో సర్వే చేసి జాజిరెడ్డిగూడెం నాగారం మండల ల మధ్య హద్దులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విచారణలో హద్దులు దాటి ఇసుక ఎత్తినట్లుగా నిర్ధారణ అయిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల రైతులు వాదోపవాదాలకు దిగినట్లుగా సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి హద్దులు దాటి ఇసుక తోడుతున్న వారిని అక్కడ నుండి పంపించేశారు. ఇసుక రీచ్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఆర్వో రెవెన్యూ సిబ్బంది నిరక్ష ్యంల్ల వల్లనే హద్దులు దాటి ఇసుకను ఎత్తారని రైతులు ఆరోపిస్తున్నారు. హద్దులు నిర్వహించారు సరే నిరక్ష ్యంల్లగా విధులు నిర్వహించిన ఎస్ ఆర్ ఓ పై చర్యలు ఏవని రైతుల ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మన ఇసుక మన పాలసీ ద్వారా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో ఇసుక రవాణా జరగాలి కానీ ఎస్ ఆర్ ఓ నిరక్ష ్యంతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జరగడం గమనార్హం. జిల్లా అధికార స్పందించి మన ఇసుక మన పాలసీ ని పటిష్టం చేయాలని రైతుల కోరారు. వారి వెంట ఆర్ ఐ అల్లావుద్దీన్ సర్వేయర్ సాయి కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో చలివేంద్రాలు ప్రారంభం




*మేళ్లచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

మండలంలోని మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండ, వేపలమాధవరం, వెల్లటూరు, హేమ్లతండ, కప్పలకుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండ, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయితీల ప్రాంగణములలో సోమవారం చలివేంద్రాలను ప్రారంభిం చి ముమ్మరంగా మినరల్ వాటర్ (మంచినీరు)ను ప్రజలకు అందజేశారు. దాతల సహకారంతో మజ్జిగ కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీల కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్,షేక్ మౌసిన్,పందిళ్లపల్లి గురవారెడ్డి,కొత్త ఉపేందర్,కనిశెట్టి నాగేంద్రబాబు,షేక్ రషీద్,బండి రామకృష్ణ,బాణోతు సునీత,కాంపాటి వెంకటేశ్వర్లు,దొంతగాని శ్యాంకుమార్,గోరుగంటి దీప్తి,చక్కెర రాజశేఖరరెడ్డితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,ప్రజలు, గ్రామపంచాయితీల సిబ్బంది

## అసఫ్ నగర్ కాలువ తూములను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

*రామన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



మండలంలోని పల్లివాడ అసఫ్ నగర్ కాల్వ నుండి సూరారం, తుర్కపల్లి మీదుగా ప్రవహిస్తూ శాలిగౌరారం వరకు పోతున్న కాలువను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగించి కాల్వ వెంట ఉన్న తూముల గేట్లను మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, జిల్లా వెంకటేశం, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్,ఎండి అక్రమ్, ఎం.డి జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, కోటా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీరియల్ ప్రకారం కొనుగోళ్లను నిర్వహించాలి

*రామన్నపేట , ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

కొనుగోళ్లను రైతుల సీరియల్ ప్రకారం నిర్వహించాలని పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి సూచించారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లు సోమవారం పంపిణీ చేసి కొనుగోలు సెంటర్లో రైతులకు నీడ ఉండడానికి చలువ పందిరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భిక్షంరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేయకుండా శుభ్రపరచిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం వెంటనే కాంట వేసి లోడు చేసి పంపాలని ,కాంట పూర్తయిన వెంటనే రైతు యొక్క వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నాయి కావున రైతులు మార్కెట్లోని ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి రామన్నపేట వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, గుత్త నరసింహారెడ్డి, ఎం డి అక్రమ్, ఎం డి రేహాన్, ఎం డి జమీరుద్దీన్, పున్న రమేష్, పృథ్వీ తదితర ప్రజాప్రతినిధులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## భారతదేశంలో గర్భవతుల శ్రీమంతాలుకు ఒక విశిష్టం స్థానం ఉంది

*రామన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



ృభారతదేశంలో గర్భవతులకు చేసే శ్రీమంతాలకు ఒక విశిష్ట స్థానం ఉందని రామన్నపేట తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడలో భాగంగా పట్టణ కేంద్రంలోని గర్భవతులకు సామూహిక శ్రీమంత కార్యక్రమం గోదాసు శిరీష పృథ్వీరాజ్ ఏర్పాటు చేసి గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశ పూర్వీకులు శ్రీమంతాలు నిర్వహించి తల్లి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కొరకు వివిధ రకాల పండ్లు, పిండి వంటలతో వారికి సంపుష్టి గా అందించి దీవించేవారు. ఇటువంటి కార్యక్రమం అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసి పౌష్టిక ఆహార లోపం, రక్తహీనత లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గర్భిణీ స్త్రీలు రేడియేషన్ ప్రభావం లేకుండా సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని ఇది పిల్లల ఎదుగుదలకు ప్రభావం చూపుతుందని తెలిపారు. బయటి కలుషిత ఆహార పదార్థాలను తినకుండా పౌష్టిక పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంతో రక్తహీనతను తరిమి కొట్టి ఆరోగ్యవంతమైన పట్టణంగా నిర్మించుకుందామని ఆమె పిలుపునిచ్చారు. సి డి పి ఓ మీర్జా సమీరా, వైద్యాధికారులు యశస్విని,అనితలు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను, అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషక ఆహారంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. . గర్భిణీలు కచ్చితంగా అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికమైన భోజనమును చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం మంజుల, ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరిలో బడిబాట కార్యక్రమం.

*తిరుమలగిరి ఏప్రిల్ 28 ప్రభాతవార్త.*

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంని సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు తిరుమలగిరి మున్సిపాలిటీ ఎక్స్. రోడ్ సమీపంలోని పద్మశాలి కాలనీ నందు బడి ఈడు పిల్లలని ఎంపీపీ ఎస్ తిరుమలగిరి నందు చేర్పించాలని తల్లిదండ్రులకు వివరించడం సోమవారం 20మంది విద్యార్థినీ విద్యార్థులని నూతనంగా అడ్మిషన్ చేయడం జరిగింది. మంగళవారం నుండి ఉదయం 6:30 గం లకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని మా పాఠశాల బృందం నిర్ణయించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్. కవిత , కె. సత్యనారాయణ రెడ్డి , ఎన్. వెంకట్రామనర్సయ్య , బి. సౌమ్యబాయి , టి. గిరి లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవమే డే ను జయప్రదం చేయండి

*తుంగతుర్తి. ఏప్రిల్ 28. ప్రభాతవార్త.*




కార్మిక దినోత్సవం గా జరుపుకునే మేడేను వాడవాడలా ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరపాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని విఎన్ భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాడు పని దినాలను తగ్గించాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కార్మికులకు ప్రమాద బీమా ఇతర భద్రతలను కల్పించాలని కోరుతూ కార్మికులు చేసిన సమ్మెకు ప్రతిఫలంగా పెట్టుబడిదారులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు మృతి చెందారని వారి రక్తం లో నుంచి పుట్టిన జెండా ఎర్రజెండా అని అన్నారు.కార్మికులకు అండగా ఉంటూ ఉద్యమానికి చేయూతనందించే దినంగా మే డే ను ప్రతి వాడలో ప్రతి గ్రామంలో కార్మిక సోదరులు ఘనంగాజరపాలని ఆయన అన్నారు .మనదేశంలో పాలకులు ఎక్కువ శాతం మంది ఉన్న కార్మిక కర్షక వర్గాల శ్రేయస్సు కోసం కాకుండా కొంతమంది పెట్టుబడిదారుల కొమ్ము కాస్తూ కార్మిక చట్టాలను తీసేసి నాలుగు గోడు గులు చేశారని దీనివల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు .కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని అన్నారు కార్మికులకు ఆ ధైర్యాన్నిచ్చే మేడేను జెండా పండుగగా ప్రతి కార్మికుడు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య జాజిగాల ముత్తయ్య బోనాల వెంకన్న సోమయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ దుకాణాల బహిరంగ వేలం

*మోత్కూరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ముందుభాగంలో నిర్మించిన 10 కమర్షియల్ దుకాణాలను సంవత్సర కాలానికి అద్దెకు ఇవ్వనున్నారు. రిజర్వేషన్ విధానానికి అనుగుణంగా, (2) ఎస్సీ, (1) ఎస్టీ, (3) బీసీ, (4) జనరల్ కేటగిరీల కింద ఈ దుకాణాలను కేటాయించనున్నారు. ఈ అద్దె దుకాణాల బహిరంగ వేలం 03.05.2025 శనివారం ఉదయం 11:00 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసక్తిగల వారు 01.05.2025 సాయంత్రం వరకు టెండర్ ఫారములు కొనుగోలు చేయవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రూ. 10,000/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మోత్కూరు కార్యదర్శి గారి పేరిట తీసి సమర్పించాల్సి ఉంటుంది. ప్రకటించిన ప్రకారం, దరఖాస్తుల పరిశీలన అనంతరం, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (మార్కెటింగ్ శాఖ) వరంగల్ గారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని స్థానిక వ్యాపారులు విస్తృతంగా వినియోగించుకోవాలని చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సభ్యులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి సమీర్, మార్కెట్ సెక్రటరీ, రైతులు పాల్గొన్నారు.

# నిరక్ష్యం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

*భువనగిరి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త్యం*



కొనుగోళ్లలో నిర్వాహకులు నిరక్ష్యం చేస్తే బాద్యుల పై శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు హెచ్చరించారు.సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరును పర్యవేక్షించేందుకు భువనగిరి మండలం నందనం, వలిగొండ మండలం సంగెం గ్రామాల్లో ని ఐకేపీ ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోళ్ల నిర్వాణతీరును పరిశీలించారు . నాణ్యత ప్రమాణాల పేరిట రోజుల తరబడి తుకాల వేయకుండా నిరక్ష్యం చూపితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు ఎగుమతి చేయాలని ఆదేశించారు. అనంతరం చౌటుప్పల్ మండలం నక్కలగూడెం గ్రామంలో పిఏసిఎస్, పెద్దకొండూరు గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ



చేశారు.ముందుగా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తూ ... రైతులతో మాట్లాడారు . వసతుల కల్పనపై రైతులను అడిగి తెలుసుకుంటూ, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలన్నారు. రైతులు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉం చుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు.తదనంతరం అధికారులతో మాట్లాడుతూ రైతుల తెచ్చిన ధాన్యాన్ని ప్రతిరోజు తేమ శాతాన్ని పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లో రైతు పేరు ధాన్యం వివరాలు సెల్ నెంబరు తప్పనిసరిగా ఉండి తీరాలన్నారు.తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేస్తూ అదేరోజు రవాణా చేపట్టి మిల్లర్లకు తరలించాలన్నారు.కలెక్టర్ వెంట అధికారులు కొనుగోలు కేంద్రం నిర్వహణ సిబ్బంది రైతులుపాల్గొన్నారు.

# చదువులో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో హుజుర్నగర్ నియోజకవర్గం పరిధిలోని గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, మట్టంపల్లి, హుజుర్నగర్, మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో ఫౌండేషన్ లీటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో క్రమశిక్షణతో కూడిన చదువు చెప్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి ప్రతి ఒక్క పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు, హెడమాస్టర్స్ కృషి చేయాలని సూచించారు. హుజుర్నగర్ నియోజకవర్గంలో చాలా మండలాలలో విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నదని, కూలి పనుల కోసం పిల్లలను తీసుకొని ఇతర ప్రాంతాలకు వలసలు పోవు కుటుంబాలను గుర్తించి అట్టివారికి అవగాహన కల్పించి పిల్లలను పాఠశాలకు పంపే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. ఎ.మంచి ప్రదర్శన చూపెట్టిన విద్యార్థులకి పెన్నులు, పుస్తకాలు ఇచ్చి అభినందించాలని అన్నారు.విద్యార్థుల పట్ల టీచర్లు స్నేహ పూర్వకంగా ఉంటూ కనీస సామర్థ్యాలు నేర్పాలని ఎం ఈ ఓ లు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు విద్యార్థులవారీగా, పాఠశాల వారీగా పరిశీలించాలని తెలిపారు.ఇప్పటి నుండి ఉపాధ్యాయులు విధుల పట్ల నిరక్ష్యం వహించకుండా అందరు ప్రతి విద్యార్థివి అసెస్ మెంట్ రిపోర్ట్, వార్షిక పరీక్షల రిపోర్ట్, విద్యార్థుల పని తీరు, తెలుగు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ అలాగే వార్షిక పరీక్షలు పై రిమార్కులు,విద్యా సంవత్సరం లో విద్యార్థులు ఉపాధ్యాయులు చేపట్టిన మంచి కార్యాచరణ, వెనకబడిన విద్యార్థుల జాబితా రూపొందించి వారిని ఎలా మెరుగుపర్చాలనే ప్రణాళికలు సిద్ధం చేసి హెడ్ మాస్టర్ కి అప్పగిస్తే హెడ్ మాస్టర్ పాఠశాల మొత్తం నివేదిక మండల విద్యాధికారికి సమర్పించాలని తెలి పారు. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని తీవ్రంగా పరిగణించి విద్యార్థుల సంఖ్య పెంచాలని, పాఠశాల లో చేరిన వారికి మెరుగైన విద్యా భోదించాలని అన్నారు. జిల్లాలో ఉర్దూ మీడియం పుస్తకాలు కొరత ఉందని ఉపాధ్యాయులు కలెక్టర్ కి సూచించగా వెంటనే కలెక్టర్ ఉర్దూ మీడియం పుస్తకాలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఇ ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ ఆశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ జనార్దన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఇంక్లూజివ్ కో ఆర్డినేటర్ రాంబాబు, జనరల్ ఈక్వలిటీ కో ఆర్డినేటర్ పూలమ్మ, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

## మే 4న పథకాలపై సంస్కృతిక కార్యక్రమాలు

*మిర్యాలగూడ. ఏప్రిల్ 28 ప్రభాతవార్త,*

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ, పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మే 4న మిర్యాలగూడ లోని ఎన్ఎస్పి క్యాంపు లో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయనున్నట్లు మిర్యాలగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, నాయకులు గుండు నరేందర్, షేక్ జిందా, సా రెడ్డి శంకర్ రెడ్డి, ఆవుల దేవేందర్ రెడ్డి. సూది రెడ్డి శేఖర్ రెడ్డి లు తెలిపారు . సోమవారం స్థానికంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రెండు లక్షల వరకు రుణమాఫీ 20 వేల కోట్లతో చేసిందని, కొత్త రేషన్ కార్డులో పంపిణీ, పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ గాయని మంగ్లీ, ఇతర ఆర్టిస్టుల ఆధ్వర్యంలో సంస్కృతి కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండ ప్రభాకర్ రెడ్డి, ఇజ్రాయిల్. బాణావత్ శంకర్ నాయక్, పోలగాని వెంకటేష్ గౌడ్, మచ్చ వెంకన్న, బి.వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభ ంలింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మంన్యాస పూర్వక రు ద్రాబి . షేకములు, బిళ్వఅర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత ్యంత ఘన ంగా జరిగాయి. ఈ కాం ్య క్రమాల్లో ఆల య చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువ ర్ధన శర్మ, శివధ నుంజ య ంశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నరి ్సంహారెడ్డి, ధర్మకర్తలు,అధిక సంఖలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మహా సిమెంట్ ఉద్యోగులకు బహుమతులు

*మేళ్లచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్య క్రమాలలో భాగంగా సోమవారం హైద్రాబాద్ రవీంద్రభారతిలో ప్రపంచ సేఫ్టీ హెల్త్‌వర్క్‌పై తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మరియు జాతీయ భద్రతా సంస్థవారి ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రతలు, నియమాలు, జీరో యాక్సిడెంట్ల గురించి నిర్వహించిన వ్యాసరచన, సేఫ్టీ స్లోగన్, వివిధ కార్యక్రమాల్లో మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ఉద్యోగులు ఎం.ప్రకాశ్,నాగరాజులకు సేఫ్టీ స్లోగన్ విభాగంలో మరియు వ్యాస రచనలో ఓంకార్‌కు, హిందీ వ్యాసరచనలో నాగేశ్వరరావుకు, ఇంగ్లీష్ సేఫ్టీ స్లోగన్ విభాగంలో బహుమతులను రా ష్ట్ర సెక్రటరీ వికాస్‌రాజ్,డైరెక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు విజేతలను అభినందించారు.

# ఆక్రమణలను తొలగించాలి

*మిర్యాలగూడ. ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఉషోదయ టౌన్ షిప్ వెంచర్ గ్రామ కంఠంతో సహా, చెరువు కాలువలను ఆక్రమించుకుందని గ్రామస్తులు సోమవారం డిటి రజనీకాంత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కంఠం భూమితో పాటు చెరువు నింపేందుకు ఏర్పాటు చేసిన చిల్లాపురం ఆర్ మైనర్ కాలవల సైతం ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించారని, దీంతో చెరువు నింపేందుకు కాల్వ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలపై విచారణ చేపట్టి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏం కోటి, ఇస్లావత్ బాలు నాయక్ , ఎం.బీ.ఎన్. రెడ్డి, అంజి, శ్రీరామ్,రమేష్, అబ్బులు, నాగునాయక్, లచ్చు బాబు తదితరులున్నారు.